

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 13-02-2026 పేజీలు : 16


## కేంద్ర నిధులతో కృష్ణా-వికారాబాద్ రైలు మార్గం నిర్మించండి



-రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్కు సీఎం ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

-హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టులకు 500 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తాం...

2 పేజీలో...

# మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు 100 ఎకరాలు బదలాయించండి

గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి రండి

రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

మూసీ పునరుజ్జీవం.. రైలు మార్గాల మంజూరు... విమానాశ్రయాల పనులు వేగవంతమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది.. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడులతో గురువారం ముఖ్యమంత్రి వరుసగా భేటీ అయ్యారు. ఆయా ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు, భూ బదలాయింపులు.. నిధుల మంజూరును కోరుతూనే రాష్ట్ర ప్రభుత్వపరంగా ఇవ్వనున్నమద్దతు, భూ కేటాయింపులను కేంద్ర మంత్రులకు సీఎం వివరించారు.

ఢిల్లీ: ఈసా... మూసీ నదుల సంగమ స్థలిలో ప్రపంచస్థాయి విద్యా సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ కేంద్రంగా నిర్మించనున్నగాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. కేంద్ర



2 పేజీలో...

## జగద్గిరిగుట్టలో ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు



- ఎమ్మార్వోకు ఆకుల సతీష్ ఫిర్యాదు

సర్వే నెంబర్ 348/1లో నిర్మాణాలు, చందాల వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు

- ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్

4 పేజీలో...

## కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

-ఓట్ల లెక్కింపు సందర్భంగా 163 దీచూూ (144 సెక్షన్) అమలు



-విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం

-ఎలక్షన్ కమిషన్ గుర్తింపు కార్డులు ఉన్న వారికే లెక్కింపు కేంద్రంలో ప్రవేశం

-- ఎస్పీ డా. శబరీష్

13 పేజీలో...

## ద్విచక్ర వాహనా చోరీల ముఠా అరెస్ట్

నలుగురు మైనర్లతో సహా ఏడుగురును అరెస్టు చేసిన సంగెం పోలీసులు

3 పేజీలో...



## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్కు 24 ఏళ్లు పూర్తి

- ఐడీపీఎల్ జంక్షన్ వద్ద అవగాహన కార్యక్రమం



- పౌరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన పోలీసులు

16 పేజీలో...

## అంతర్జాతీయ ప్రమాణాలతో మమూనురు ఎయిర్పోర్ట్ ను నిర్మించాలి..

**- పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

ఢిల్లీ: తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్కు సమీపంలో నిర్మించనున్న మామూనూరు ఎయిర్పోర్ట్ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుతో పార్లమెంట్లోని ఆయన ఛాంబర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. మామూనూరు ఎయిర్పోర్ట్కు అవసరమైన భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మామూనూరు ఎయిర్పోర్ట్ లో కార్గో సేవలతో పాటు



2 పేజీలో...



# 44 కార్మిక చట్టాల ను పునరుద్ధరించాలి

## ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు డిమాండ్ ......

బాన్సువాడ ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర). 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని పునరుద్ధరించాలని గురువారం ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బాస్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా బాన్సువాడ పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు గల ఎంఎల్ఎస్ పాయింటు వద్ద సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యం లో ఒక్కరోజు సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భం గా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు మాట్లాడుతూ. కేంద్రం లో ని బిజెపి ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న చట్టాలను రద్దు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు. 44 కార్మిక చట్టాలను పునరు ద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ అమలు నోటిఫికేషన్ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీలకు స్వంత గోదాములు నిర్మించాలని, హమ్మాలీల కు పని భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గంపల సాయిలు, జట్పట్ భూమయ్య, రాపర్తి సాయిలు, ధర్మం చిన్న సాయిలు, కే సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## నాగం పేట గ్రామ సర్పంచ్ ను సన్మానించిన కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్. కొండూరు గాంధీరావు



గంభీరావుపేట ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) : గంభీరావుపేట మండలం నాగం పేట గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన మద్దుల రాజిరెడ్డి నీ కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంటరీ కో కన్వీనర్ కొండూరు గాంధీ గురువారం రోజున మద్దుల రాజిరెడ్డి తోపాటు ఉప సర్పంచ్ నవీన్ కుమార్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇది కార్యక్రమంలో వార్డు సభ్యులతో పాటు మాజీ ఎంపీపీ అంజిరెడ్డి పాల్గొన్నారు.

### ప్రివిలేజ్ మోషన్ పేరుతో

# ప్రజాస్వామ్యాన్ని కుంచించాలనే బీజేపీ ప్రభుత్వ కుట్రను ఖండిస్తున్నాం - షేక్ షాకీర్

ఆదిలాబాద్: బోథ్, పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ప్రివిలేజ్ మోషన్‌ని ప్రతిపాదించడం అత్యంత దురదృష్టకరమైనది మరియు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన చర్య దీన్ని కాంగ్రెస్ పార్టీ నాయుడిగా, ప్రజా ప్రతినిధిగా, ప్రజాస్వామ్యవాది గా నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించడం, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడి రాజ్యాంగబద్ధ హక్కు. ఈ హక్కును అణగదొక్కడానికి, ప్రశ్నించే స్వరాలను మౌనంగా మార్చడానికి ప్రివిలేజ్ మోషన్ వంటి ప్రక్రియలను ఆయుధాలుగా ఉపయోగించడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ ధోరణిని మరోసారి బయటపెడుతోంది.

శ్రీ రాహుల్ గాంధీ గారు దేశ ప్రజల ఆందోళనలను, యువత, రైతులు, మధ్యతరగతి మరియు అణగారిన వర్గాల సమస్యలను నిరంతరం లేవనెత్తుతున్నారు. వాటికి సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, రాజకీయ ప్రతీకార భావంతో ఈ చర్యలకు దిగుతోంది. ఇది పార్లమెంట్ గౌరవాన్ని కాపాడే చర్య కాదు; ప్రజాస్వామ్య చర్చను దెబ్బతీయే ప్రయత్నం. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజం. కానీ వాటిని అణచివేయడం అసహజం, అనైతికం. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ రాజకీయ ప్రేరేపిత చర్యలను ఉపసంహరించుకోవాలి మరియు పార్లమెంట్‌ను చర్చలకు వేదికగా ఉపయోగించాలి, బెదిరింపులకు కాదు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల హక్కుల కోసం ఎప్పటికీ పోరాటం కొనసాగిస్తుంది.



# మానవత్వం చాటుకున్న అంకోల్ గ్రామ యువత..

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి........

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత !



బాన్సువాడ ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర). మానవత్వం చాటుకున్న అంకోల్ గ్రామ యువత గురువారం మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన సంఘటన జరిగింది. బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల పరిధిలోని అంకోల్ మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అంకోల్ గ్రామానికి చెందిన పసుపుల సాయిలు అకాల మరణం చెందడం యావత్ గ్రామాన్ని తీవ్ర విషాదం లో ముంచెత్తింది. నిరుపేద కుటుంబాని కి చెందిన సాయి మరణం తో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది. కదిలించిన కష్టం.. కదిలిన యువత సాయి కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో గ్రామ యువకులంతా ఏకమయ్యారు. తమ స్నేహితుడి కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకొని, చందాలు సేకరించారు. తమవంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ స్పందించి ?63,500 (అక్షరాలా అరవై మూడు వేల ఐదు వందల రూపాయలు) జమ చేశారు. సహాయం అందజేత ? ఈ మొత్తాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి, తద్వారా ఆ కుటుంబానికి చిన్నపాటి భరోసాను కల్పించారు. "డబ్బు మనిషిని తిరిగి తీసుకురాలేదు, కానీ ఆ కుటుంబం ఈ కష్ట కాలం లో కోలుకోవడానికి మా వంతు చిన్న ప్రయత్నం ఇది" అని గ్రామ యువత ఈ సందర్భంగా తెలిపారు. ?"మానవ సేవయే మాధవ సేవ" అని నిరూపిస్తూ, తోటి స్నేహితుడి కుటుంబం కోసం ముందుకు వచ్చిన అంకోల్ గ్రామ యువకులని గ్రామస్తులు మరియు పరిసర ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు.

# అంతారం గ్రామంలో గ్రామ సభ

చేవెళ్ల,ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామ పంచాయతీలో గురువారం గ్రామ సభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సభలో అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతులైన తాగునీరు, పారిశుద్ధ్యం, సీసీ రోడ్ల నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. గ్రామస్తులు, యువకులు తమ సమస్యలు, సూచనలను సభలో వెల్లడించారు. గ్రామ సమస్యలను ప్రజలతో నేరుగా చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కావలి వెంకటేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి నామ శ్రీకాంత్, వార్డు సభ్యులు నాగారం ప్రవీణ్ గౌడ్, జుట్టు సుధాకర్, గ్రామస్తులు సీహెచ్.సుధాకర్, పి.వెంకటేష్, బుచ్చయ్య, కారోబార్ బాలు, పంచాయతీ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.



# కౌంటింగ్ సెంటర్‌లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించినా జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు

మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఫిబ్రవరి 12(విశాలాంధ్ర న్యూస్): మెదక్ మున్సిపాలిటీ కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం జరగనున్న నేపథ్యంలో వేస్లీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కౌంటింగ్ సెంటర్‌లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కౌంటింగ్ సెంటర్‌లోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిని కచ్చితంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. చెల్లుబాటు అయ్యే అనుమతిపత్రాలు ఉన్నవారికే ప్రవేశం కల్పించాలని, ఇతరులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు. మహిళా అభ్యర్థులను మహిళా సిబ్బందిచే మాత్రమే తనిఖీ చేయాలని ప్రత్యేకంగా సూచించారు.

మొబైల్ ఫోన్లు, ఇతర పరికరాలను కౌంటింగ్ సెంటర్‌లోకి అనుమతించబోమని తెలిపారు. భద్రతా పరంగా విధించిన నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులను



ఆదేశించారు. విధుల్లో నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు.

అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లు పోలీసులచే కేటాయించిన ప్రదేశాల్లో మాత్రమే వాహనాలు పార్క్ చేయాలని సూచించారు. భద్రతా సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ గారు స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 163 అమలులో ఉంటుందని, నాలుగురికి మించి గుంపుగా చేరడం నిషేధమని తెలిపారు. ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం, ఊరేగింపులు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు.

గొడవలు, అల్లర్లు సృష్టించే వారిపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడుతూ ఎన్నికల ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## నేడు జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు..

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 12,విజన్ ఆంధ్ర: కొండపాక మండల కేంద్రంలో సిఎం కప్ టోర్నమెంట్ క్రీడలు గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనున్నట్లు ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ తెలిపారు. సిఎం కప్ క్రీడల్లో భాగంగా జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందనీ ఆయన పేర్కొన్నారు. డివైఎస్ఓ, బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిద్దిపేట వారి ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కొల్లాపూర్ ఫిబ్రవరి 12 : ( విజన్ ఆంధ్ర ) : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని రామాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బత్తిని ఎల్లయ్య కుమారుడు బత్తిని బాలయ్య (39) కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుర గౌని నిర్మల నిరంజన్ గౌడ్ గురువారం పరామర్శించారు. అనంతరం 50 కేజీల బియ్యం, రూ,5000లను ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవిష్యత్తులో పార్టీ పరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము గోపాల్ యాదవ్, ఉప సర్పంచ్ పరశురాముడు, వార్డు సభ్యులు బిజ్జల శేఖర్ రెడ్డి, రాజు,నాయకులు రామస్వామి యాదవ్, ఆకునవోని దర్గయ్య,ఆడేం నిరంజన్, గడ్డం మల్లేష్ యాదవ్ ,మోసం బాలయ్య, గడ్డం కురుమయ్య, చాకలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా సమ్మె జయప్రదం చేయండి

### -కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

నర్సాపూర్ 12ఫిబ్రవరి (విజన్ఆంధ్ర)నియోజకవర్గం లోన హత్నూర మండలంలోని వివిధ పరిశ్రమల వద్ద కార్మికులకు 12న జరిగే సమ్మె జయప్రదం చేయాలని కరపత్రాల పంపిణీ చేస్తూ కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా జి సాయిలు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గానికి నష్టం చేసిందని అన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి అన్యాయం చేస్తూ పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులు కనుగొనంగా పనిచేస్తుందని కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు ఉపసంహరించుకోవాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహిపాల్ వీరేశం శేఖర్ బాలరాజు నరసింహులు షబ్బీర్ రాజు నారాయణ మల్లేష్ పాల్గొన్నారు.

## పోస్టర్ పాట రిలీజ్

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన లగచర్ల సురేష్ హైదరాబాద్, నంది నగర్లో సురేష్ దర్శకత్వం వహించిన మహాశివరాత్రి పాట త్రినేత్ర స్టూడియోస్ బ్యానర్ పై వస్తున్న సందర్భంగా KTR గారి ఆధ్వర్యంలో పోస్టర్ మరియు పాట రిలీజ్ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గారు మాజీ మంత్రి మల్లారెడ్డి గారు ప్రొడ్యూసర్ శ్రీకాంత్ గౌడ్ కుమార్ యాదవ్ బద్రీనాథ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## జాతీయ రహదారి పై బైఠాయింపు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ...

నస్పూర్, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ గురువారం కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎన్ హెచ్ 63 నెంబర్ జాతీయ రహదారిపై బయటాయించి రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పారపు సారయ్య పాల్గొని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా విభజించి 65 కోట్ల సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కులను పూర్తిగా హరించి వేయడం జరుగుతుంది. ముఖ్యంగా ఫిక్స్ టర్మ్ జాబు పేరిట శాశ్వత ఉద్యోగాలను కనుమరుగు చేయడం జరుగుతుంది. కార్మికులకు యూనియన్ పెట్టుకునే హక్కు కోల్పోవడం, సమ్మె చేసే హక్కును కోల్పోవడం, 12 గంటల పని విధానాన్ని అమలు చేయడం, పరిశ్రమల యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛను అధికారాలను కట్టబెట్టి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ఈ నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేసి, పాత 29 కార్మిక చట్టాలను తిరిగి అమలుపరచాలని బిజెపి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెను చేపట్టడం జరిగింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్లను తెలంగాణ రాష్ట్రంలో అమలు పరచమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిచో ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ సంఘాల మాటలను కార్మికులు విశ్వసించరని తెలియజేస్తున్నాం. సమ్మెను విజయవంతం




చేసిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి పొన్నగంటి అశోక్, ఏఐఎఫ్టియు నాయకులు పోచమల్లు, ఎస్టిపిపి నాయకులు సాయి కృష్ణారెడ్డి, విక్రమ్, ప్రదీప్ రెడ్డి, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు గుంపుల సారయ్య, పిడిఎస్యు నాయకులు, హెచ్ఎంఎస్ ఫిట్ సెక్రటరీలు తులా అనిల్ కుమార్, దుర్గం లక్ష్మణ్ ఎర్రంశెట్టి సాయికుమార్, చెవుల శ్రీనివాస్ నాయకులు, అనిల్ అడ్డూరి, సంపత్, సందీప్ గౌడ్, మీసాల మహేందర్, కమల్ తూడి నవీన్ రాధాకృష్ణ, హెచ్ఎంఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి

### - నెలకు రూ. 10 వేల పెన్షన్, రూ. 26 వేల కనీస వేతనం ఇవ్వాలి

### - - ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె సక్సెస్

గరిడేపల్లి ఫిబ్రవరి 13 విజన్ ఆంధ్ర: గరిడేపల్లి మండల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తోందని, కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని ఏఐటీయూసీ (ఏఐటీయూసీ) జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు బెజ్జం రమేష్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా ఈ క్రింది డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు:
- పెన్షన్ & గ్రాడ్యుటీ: అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ పెన్షన్, గ్రాడ్యుటీ సౌకర్యం కల్పించాలి. 55 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి వృధాప్యంలో ఆసరాగా ఉండేందుకు నెలకు కనీసం రూ. 10,000 పెన్షన్ అందించాలి.
- అంగన్‌వాడీ & ఆశా కార్యకర్తలు: అంగన్‌వాడీలు, ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వారికి కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలి. యాప్‌ల పేరుతో, సర్వేల పేరుతో వారిని వేధించడం తగదని మండిపడ్డారు.
- లేబర్ కోడ్‌ల రద్దు: కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి, గతంలో ఉన్న కార్మిక చట్టాలను యథాతథంగా కొనసాగించాలని కోరారు.
- పని భద్రత: అసంఘటిత కార్మికులకు పని భద్రతతో పాటు, ప్రమాద బీమా (యాక్సిడెంట్ బెనిఫిట్స్), ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

పాల్గొన్న నాయకులు:
ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ నాయకులు ఎడవల్లి వెంకటేశ్వర్లు, నందిపాటి వినోద్, పిట్టా రామకృష్ణ, ఆంజనేయులు, సత్యనారాయణ చారి, సూర్యనారాయణ, గుగులోతు పాండు, సతీష్, వీరు నాయక్, నాగమ్మ, వినోద, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ లోని ఫులాజి బాబా విద్యాసంస్థలు మూత పడే అవకాశాలు.?

ఉట్నూర్: ఉట్నూర్ లోని ఫులాజీ బాబా విద్యాసంస్థలు మూత పడే అవకాశాలు ఉన్నాయి అనే భయంతోనే బీజేపీ మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పైన దుష్ప్రచారం. గౌరవ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు పటేల్ గారి పై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు. ఈ రోజు ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం ఉట్నూర్ లో ప్రెస్మీట్ లో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య గారు, ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్ గారు,
మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జైవంత్ గారు,
కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసండ్ల ప్రభాకర్ గారు,
గిరిజన నాయకులు మర్సుకోలా తిరుపతి గారు మాట్లాడుతూ
'ఏజెన్సీ ప్రాంతంలోనీ విద్యార్థులు ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో గౌరవ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు పటేల్ గారు ఎంతోకృషితో ఉట్నూర్ లో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేయిస్తే ఓర్వలేక వారి విద్యావ్యవస్థ మూత పడతాయని భయంతో గిరిజన ప్రాంత విద్యార్థులను దోచుకోవడమే లక్ష్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోనీ ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ విద్యార్థులకు ఉన్నతవిద్య ను దూరం చేయడమే వారి లక్ష్యంగా కుట్ర చేస్తున్నారు'. వెనక బడిన ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్థులు విద్యను అభ్యసించడం మీకు ఇష్టం లేదా ఈ ప్రాంత విద్యార్థులు ఎదగడం మీరు ఊర్వలేక ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల సంక్షేమం



కొరకు, ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి గౌరవ శాసనసభ్యులు వెడ్మ భొజ్జు పటేల్ గారిని చూసి ఓర్వలేకనే బిజెపి మరియు బిఆర్ఎస్ నాయకులు ఖానాపూర్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే గారిపై దుష్ప్రచారం చేస్తున్నారు కాబట్టి ఏజెన్సీ ప్రాంతంలోనీ ఇంద్రవెల్లి, నార్నూర్ మరియు సిరికొండ మండలాల ప్రజలు బి.జె.పి బీ.ఆర్.ఎస్ నాయకుల దుష్ప్రచారం తిప్పి కొట్టి వారికి బుద్ది చెప్పాలని, త్వరలోనే ఒక జె.ఎ.సి నీ ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అన్సర్ గారు, బిరుదుల లాజర్ గారు , నిస్సార్ గారు, నందం గారు, అరికిళ్ల అశోక్ గారు, జాదవ్ రాజేష్ గారు, శేఖర్ గారు, హన్మంతు గారు, రాపల్లి భాస్కర్ గారు, ఆరపెల్లి రాజేశం గారు, సాదని సంతు గారు, రాజాగౌడ్ గారు, తిరుపతి గారు, లక్ష్మణ్ గారు, భీమన్న గారు, పాల్గొన్నారు.

## నిలిచి పోయిన రేషన్ బియ్యం పంపిణీ....

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 12,విజన్ ఆంధ్ర: కుకునూరుపల్లి మండల కేంద్రంలో ప్రతి నెల ప్రభుత్వం పంపిణి చేసే రేషన్ బియ్యం సరఫరా నిలిచిపోయింది.. మండల కేంద్రంలో రెండు బియ్యం పంపిణి చేసే దుకాణాలు ఉన్నాయి. ప్రతి నెల రెండు దుకాణాల్లో పంపిణి జరిగేది. ఒక దుకాణంలో పంపిణి జరగకపోవడంతో ప్రజలందరూ ఒకే దుకాణం దగ్గర బారులు కడుతూ, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి బియ్యం సరఫరాను తిరిగి ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

### ఈర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు ఆట వస్తువుల విరాళం

### - సెవెన్‌టీన్ థౌసండ్ స్వచ్ఛంద సంస్థకు అభినందనలు



చేవెళ్ల,ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సెవెన్‌టీన్ థౌసండ్ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సౌజన్యంతో ఆట వస్తువులను గురువారం అందజేశారు. పాఠశాల విద్యార్థుల కోసం ఉయ్యాలా, స్లయిడ్, క్లైంబింగ్ తదితర ఆట సామగ్రిని విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ సర్పంచ్ ముత్తంగి లావణ్య రాజశేఖర్ ప్రత్యేక కృషితో స్వచ్ఛంద సంస్థ సహకారంతో పాఠశాలకు ఆట వస్తువులు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయన్నారు. సర్పంచ్ లావణ్య రాజశేఖర్ మాట్లాడుతూ... ఇప్పటికే పాఠశాలలో మన ఊరు – మన బడి కార్యక్రమం కింద అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దయాకర్, వార్డు సభ్యులు రాఘవేందర్ గౌడ్, ఉస్మాన్, అనూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివరాత్రికి సిద్ధమైన శివాలయాలు

### -భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

–నల్లబెల్లి ఫిబ్రవరి12,(విజన్ ఆంధ్ర): శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని గుండ్లపహాడ్, మేడపల్లి గ్రామాలలో ఉన్నటువంటి రాజరాజేశ్వర స్వామి దేవాలయాలు సర్వాంగ సుందరంగా సిద్ధమయ్యాయి. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయా ఆలయ కమిటీల నిర్వాహకులు ఆదివారం పేర్కొన్నారు. శివరాత్రి పర్వదినం రోజు ఉదయం 5:30 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అభిషేకాల తో పాటు నిత్య అర్చనలు, అదేవిధంగా ఉదయం 10 గంటలకు మహా రుద్ర హోమం, రాత్రి 8:30 గంటలకు పార్వతీ సమేత శ్రీ రాజరాజేశ్వర స్వామికి కళ్యాణ మహోత్సవం. రాత్రి 12 గంటల అనంతరం లింగోద్భవ సమయంలో బిల్వార్చన సుగంధ పుష్పార్చన మహాకండ హారతి పంచామృత తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని ఆయా ఆలయాల కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఇంతటి మహాద్భుతమైన కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివరాత్రి జాగరణ మహోత్సవాన్ని దిగ్విజయం చేయడంతో పాటు ఆ పార్వతీ సమేత రాజరాజేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి,మేడపల్లి, గుండ్లపహాడ్ గ్రామాల రాజరాజేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్లు కార్యవర్గ సభ్యులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓంకారేశ్వర స్వామి వార్షికోత్సవంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

### - హెచ్ఏఎల్ కాలనీలో భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించిన తొలి వార్షికోత్సవం

### - ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే

గాజుల రామారాం, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారాం డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీలో ఉన్న ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో తొలి వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓంకారేశ్వర స్వామి తొలి వార్షికోత్సవానికి హాజరుకావడం ఆనందంగా ఉందని తెలిపారు. స్వామివారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం



అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ వేడుకల్లో శివగౌరీశెట్టి, దత్తాత్రేయ స్వామి, రాజగోపాల్ రెడ్డి తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## ధనిక్ భారత్ మిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ దిశానిర్దేశం

### - కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద హాజరు

### - పరీక్షల భయాన్ని జయించి లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచన

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): ధనిక్ భారత్ మిషన్ ఆధ్వర్యంలో హైస్కూల్ , ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమం గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్‌లోని పద్మావతి కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బి.ఆర్.ఎస్.ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సరైన మార్గదర్శకత్వంతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చని అన్నారు. చిన్న వయసులోనే లక్ష్యాలను నిర్ణయించుకుని క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవడం సాధ్యమని పేర్కొన్నారు. పరీక్షలను భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని సూచించారు. కార్యక్రమంలో నిపుణులు పదో తరగతి పరీక్షల భయం అధిగమించే విధానాలు, పదో తరగతి అనంతరం సరైన కోర్సుల ఎంపిక, పరీక్షలకు సన్నద్ధం కావడం, ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ తర్వాత విద్యా ప్రణాళిక, ఇంజనీరింగ్, వైద్య రంగాలలో అవకాశాలు, పోటీ పరీక్షల్లో విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా



విద్యారంగానికి తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జెమినీ కుమారి, మోటివేషనల్ స్పీకర్ బాలలత మల్లవరపు, ట్రస్మా అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ ఆంజనేయులు, ట్రస్మా కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్, చైర్మన్ కోలా వెంకటేష్ ముదిరాజ్, దయాకర్, వివిధ పాఠశాలల ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి

### -- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

### సోనాబన్ మోహన్ అపార్ట్‌మెంట్‌లో ఘనంగా శ్రీ గణపతి ఆలయం రెండవ వార్షికోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్‌లో ఉన్న సోనాబన్ మోహన్ అపార్ట్‌మెంట్‌లో శ్రీ గణపతి ఆలయం రెండవ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి గణపతి స్వామి ఆశీస్సులు కోరారు. అనంతరం భక్తులతో కలిసి హారతులు ఇచ్చి, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణపతి స్వామి కృపతో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా, ఐశ్వర్యవంతంగా జీవించాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సౌహార్దత, శాంతి వాతావరణాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కాలనీల్లో ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించడం ద్వారా పరస్పర



అవగాహన, సహకారం పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కోరే ఆనంద్, కె రాయప్ప రెడ్డి, కిరణ్ కుమార్, వెంకటేష్, రావు మధుసూదన్ రావు, శ్రీధర్, నర్సింహా రెడ్డి, స్థానిక నాయకులు సంపత్ మాధవ్ రెడ్డి, కుంటా సిద్దిరాములు, గుమ్మడి మధుసూదన్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, నదీమ్ రాయ్, కాలే గణేష్, బాల మల్లేష్, కుంటి మల్లేష్, రాములు యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు. అపార్ట్‌మెంట్ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జోర్దార్ గ కొనసాగిన పెద్దమ్మ తల్లి ఆలయంలో పూజలు, అన్నదానం




బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) ఫిబ్రవరి 12 :- "అలకొండ పురి రమ్య నగై:
నవబి రావృతా !
తత్రేషా తు మహాదేవి పెద్దమ్మ ప్రతిష్ఠితా!! ( తొమ్మిది ఏతైనా నల్ల రాళ్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ,వల్లకొండ, ఏబాల్కొండ అనే గ్రామంలో మహా శక్తి అయిన పెద్దమ్మ తల్లి దేవత పూర్వములోనే ప్రతిష్టించ బడినది.
నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని పెద్దమ్మ తల్లి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా గురు వారం రోజున ఉచ్చాలను ఆలయ కమిటీ అధ్యక్షులు రాజు, మరియు కమిటీ సభ్యులు కలసి ఘనంగా నిర్వ హించారు. ఉదయం 6:00 అమ్మవారికి అభిషేకం తో పాటు,గణపతి పూజ, నవగ్రహ, కలశపూజ, చండి హోమం జోర్దార్ గ కొన సాగాయని,చండి హోమంలో ప్రముఖ పండితులైన నిమ్మ గడ్డ సందీప్ శర్మ. దీక్షిత్ శర్మ. కీర్తి రాఘవ శర్మ. అభిషేక్ శర్మ పాల్గొన్నారు.స్థానిక ముదిరాజ్ కులం నేతృత్వంలో అన్నదానని విజయవంతంగ నిర్వ హించారు.అలాగే ఈ రోజు జరిగిన పూజ కార్యక్రమంలో నిజామాబాదు, నిర్మల్, ప్రాంతాల భక్తులు మరియు మహిళా మణులు హాజరై అమ్మవారికి ఒడి బియాలు, పసుపు, కుంకు మలు సమ ర్పించుకున్నారు.
"ఓం నమో శ్రీ పెద్దమ్మ దేవియై నమః. " ఆ ఆదిశక్తి అనుగ్రహంతో బాల్కొండ లోని ముదిరాజ్ కుటుంబాలకు బాల్కొండ లోని శ్రీ నిమిషంభ దేవి ఆలయ సేవకులు
బి. ఆర్. నర్సింగ్ రావు కృతజ్ఞ తలు తెలిపారు.
కనపడటం లేదు
నేడు కలియిగా ప్రభావంతో శక్తి స్వరూపమైన స్త్రీలు హిందూ సంప్రదాయాలతో కనపడటం లేదు,పూర్వం రోజుల్లో మన నారి మణులు నుదుటన గుండ్రటి ఆకారంలో కుంకుమ బొట్టు, కళ్లకు కాటిక, తలలో పూలు, అంద మైన వాలు జడ, చేతులకు గాజులు, ఒళ్ళు నిండా చీర,చేతినిండా జాకెట్,కాళ్లకు మట్టేలు, ఉండేదని,నేటి స్త్రీలు నుదుటిన కని... కనిపించని చిన్న టికిల్ బొట్టు, పెదవులకు లిప్టిక్,తల విర బూసిన వెంట్రుకలు, ఒళ్ళు కనిపించే విధంగా రెడీ మేడ్ వస్త్రాలను ధరించి బాల్కొండ లోని ఆలయాల్లోకి వస్తే ఆలయంలోకి ప్రవేశం కల్పించ వద్దని శ్రీ నర్సింగ్ రావు ముదిరాజ్ కులం వారికి విజ్ఞప్తి చేసారు. ఈ క్షేత్రానికి ఎలా చేరుకోవాలి
నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కొలువై ఉన్న శపెద్దమ్మ తల్లి దేవాలయం బాల్కొండ ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జి ప్రారంభంలో ఉందని, హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ – నాగపూర్ జాతీయ రహదారి పై బాల్కొండ ఉంది. అతి సమీ పంలో ఆసియ ఖండం లో నే వెడల్పు అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 8 కి.మీ.దూరంలో కలదు.పవిత్ర శక్తి స్వరూపిణి అయిన పెద్దమ్మ తల్లి అమ్మ వారిని దర్శించుకుని జీవన ముక్తి పోదాలని అసిసద్దామా ..మరి

# లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా గాంధీనగర్, జీడిమెట్లలో కార్మికుల గర్జన

## నూతన లేబర్ కోడ్ రద్దు చేయాలంటూ డిమాండ్ -- పరిశ్రమ యాజమాన్యాల స్వచ్ఛంద బంద్‌తో సమ్మె విజయవంతం



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు గురువారం జీడిమెట్ల, గాంధీనగర్ పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికులు భారీ సమ్మెలో పాల్గొన్నారు. పరిశ్రమ యాజమాన్యాలు స్వచ్ఛందంగా బంద్‌కు అనుమతించడంతో అనేక పరిశ్రమల్లో ఉత్పత్తి కార్యకలాపాలు నిలిచిపోయాయి. సమ్మె ప్రశాంతంగా సాగి విజయవంతమైంది.
షాపూర్ నగరంలో నిర్వహించిన కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సిఐటియు నేతలు అంజయ్య, టీసీయూ నాయకులు ప్రవీణ్, ఏఐఎఫ్‌టీయూ ప్రతినిధులు పద్మ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు ప్రాధాన్యం ఇస్తూ కార్మిక హక్కులను పరిమితం చేస్తోందని ఆరోపించారు. నూతన లేబర్ కోడ్ అమలు వల్ల వందేళ్ల క్రితం సాధించిన ఎనిమిది గంటల పని దినం, ఉద్యోగ భద్రత, యూనియన్ హక్కులు, జీతభత్యాలపై చర్చించే హక్కులు బలహీనపడే ప్రమాదం ఉందన్నారు. కంపెనీ యాజమాన్యాలకు అధికాధికారాలు ఇవ్వడం ద్వారా కార్మికులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సుమారు ముప్పై కోట్ల అసంఘటిత కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారని నాయకులు తెలిపారు. ఇది కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరిక అని పేర్కొంటూ, వెంటనే నూతన లేబర్ కోడ్‌ను రద్దు చేసి కార్మిక హక్కులను పరిరక్షించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీడిమెట్ల పరిధిలోని పలు పారిశ్రామిక యూనిట్లలో వందలాది కార్మికులు బంద్‌లో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు నరసింహారెడ్డి, బక్కరి మల్లేష్, గుర్రప్ప, కె. శ్రీనివాస్, పి. శ్రీనివాస్, రమేష్, భీమేష్, మహేందర్, యాగంటి, మజ్జి గౌరి, సిఐటియు నాయకురాలు స్వాతి, టీసీయూ నేతృత్వంలోని ఆంజనేయులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ సమ్మె కేవలం ఒకరోజు నిరసనగా కాకుండా కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సాగుతున్న విస్తృత ఉద్యమంగా భావించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పరిశ్రమలు, కార్మికులు, ప్రభుత్వం మధ్య సమతౌల్యం కాపాడకపోతే దేశ శ్రమ వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశముందని వారు హెచ్చరించారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ



గంభీరావుపేట ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో గురువారం రోజున ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ నీ గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన బిజెపి నాయకులతో కలిసి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండలను పంపించేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజ బోయిన అర్చన మాట్లాడుతూ, కట్టెల పొయ్యిలతో కళ్ళలో నుండి నీరు కారడంతో అనేక అనారోగ్యం సమస్యలు వచ్చేవి దీనిని దృష్టిలో పెట్టుకొని ఆడ తల్లులపై దయవుంచి ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇస్తున్నటువంటి నరేంద్ర మోడీ గారికి మా గ్రామ మహిళల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు బిజెపి బూత్ అధ్యక్షులు ఎల్లం, రాజు దేవా గౌడ్ చాత్ర బోయినరాజు, రాజేష్ చారి రాకేష్ రాజేష్ శ్రీనివాస్ తోపాటు తదితరులుపాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ లో అధికారులకు అవగాహన.

## బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి.....

బాన్సువాడ ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర). మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనల పై గురువారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణమై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు ఎస్ఆర్ఎన్ కే డిగ్రీ కళాశాల లో ఎన్నికల ఓట్ల లెక్కింపు సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించనైనది. ఇట్టి శిక్షణా తరగతుల కు సబ్ కలెక్టర్ హాజరై కౌంటింగ్ లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కౌంటింగ్ సిబ్బంది కి తెలియజేయడం జరిగింది. డెమోన్‌స్ట్రేషన్ క్లాసులు నిర్వహించి మాక్ కౌంటింగ్ ద్వారా వారికి శిక్షణ ఇవ్వనైనది. ఈ అవగాహన కార్యక్రమం లో ఎన్నికల అధికారులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉట్నూర్ లోని పులాజి బాబా విద్యాసంస్థలు మూత పడే అవకాశాలు

ఉట్నూర్: ఉట్నూర్ లోని పులాజీ బాబా విద్యాసంస్థలు మూత పడే అవకాశాలు ఉన్నాయి అనే భయంతోనే బీజేపీ మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పైన దుష్ప్రచారం. గౌరవ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు పటేల్ గారి పై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు ఈ రోజు ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం ఉట్నూర్ లో ప్రెస్మీట్ లో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం జిల్లా అధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య గారు ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్ గారు,
మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జైవంత్ గారు,
కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసండ్ల ప్రభాకర్ గారు,
గిరిజన నాయకులు మర్సుకోలా తిరుపతి గారు మాట్లాడుతూ
ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులు ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో గౌరవ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు పటేల్ గారు ఎంతోకృషితో ఉట్నూర్ లో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేయిస్తే
ఓర్వలేక వారి విద్యావ్యవస్థ మూత పడతాయని భయం తో గిరిజన ప్రాంత విద్యార్థుల ను దోచుకోవడమే లక్ష్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ విద్యార్థులకు ఉన్నతవిద్య ను దూరం చేయడమే వారి లక్ష్యం గా కుట్ర చేస్తున్నారు. వెనక బడిన ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్థులు విద్యను అభ్యసించడం మీకు ఇష్టం లేదా ఈ ప్రాంత విద్యార్థులు ఎదగడం మీరు ఊర్వలేక ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల సంక్షేమం కొరకు, ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి గౌరవ శాసనసభ్యులు వెడ్మ భొజ్జు పటేల్ గారిని చూసి ఓర్వలేకనే బిజెపి మరియు బిఆర్ఎస్ నాయకులు ఖానాపూర్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే గారిపై దుష్ప్రచారం చేస్తున్నారు కాబట్టి ఏజెన్సీ ప్రాంతంలోని ఇంద్రవెల్లి, నార్నూర్ మరియు సిరికొండ మండలాల ప్రజలు బి.జె.పి బీ.ఆర్.ఎస్ నాయకుల దుష్ప్రచారం తిప్పి కొట్టి వారికి బుద్ధి చెప్పాలని, త్వరలోనే ఒక జె.ఎ.సి నీ ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆన్సర్ గారు, బిరుదుల లాజర్ గారు , నిస్సార్ గారు, నందం గారు, అరికిళ్ల అశోక్ గారు, జాదవ్ రాజేష్ గారు, శేఖర్ గారు, హన్మంతు గారు, రాపల్లి భాస్కర్ గారు, ఆరపెల్లి రాజేశం గారు, సాదని సంతు గారు, రాజాగౌడ్ గారు, తిరుపతి గారు, లక్ష్మణ్ గారు, భీమన్న గారు, పాల్గొన్నారు

# అంగన్వాడీ టీచర్ల బాధ్యతలు మార్చవద్దు

## -తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత.

## -వెంటనే ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

## - సిఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు



అందోల్ / మెదక్ ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) : రేగోడ్ మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రం నిర్వహణ బాధ్యతలు గ్రామ సర్పంచ్ లకు ఇవ్వడాన్ని నిరసిస్తూ అంగన్వాడీ టీచర్లు,ఆయా వర్కర్లు సిఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించి తహసీల్దార్ దత్తు రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వనికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ మండల అధ్యక్షురాలు మంజుల,వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు,ఆయా వర్కర్లు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ పై ఉచిత శిక్షణ కార్యక్రమం




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక బోథ్ ఎట్ ఆదిలాబాద్ గిరిజన డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్,హైదరాబాద్ మరియు కళాశాల ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బాల్యం నుండి జీవనోపాధి లక్ష్యంలో భాగంగా గురుకుల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ ద్వారా ఉపాధి నైపుణ్యాలను అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శివకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ కే.ప్రవీణ్ కుమార్,కళాశాల ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ జి.లక్ష్మణ్, రాజేష్, ఇంచార్జ్ వైస్ ప్రిన్సిపల్ శిరీష, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 12 నుండి 18 వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు.

# విజన్ ఆంధ్ర దిన పత్రిక క్యాలెండర్లను

## ఆవిష్కరించిన...చావరా స్కూల్ ప్రిన్సిపల్ జిన్స్ థామస్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక చావరా అకాడమీ లో...స్కూల్ ప్రిన్సిపల్ జిన్స్ థామస్ విజన్ ఆంధ్ర దిన పత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పత్రికలు సమాజపు వెలుగు దివిటీలని... ప్రజల యొక్క సమస్యలను... ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమాజపు సర్వతోముఖాభివృద్ధికి అలసట లేకుండా పని చేస్తాయని అలాగే... జిల్లాలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు మా చావరా అకాడమీ అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు... ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి వేడపట్ల సాయన్న ఉన్నారు.



# విజన్ ఆంధ్ర దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

## – ఆవిష్కరించిన బోథ్ ఆదిలాబాద్ టి జి టి డబ్ల్యూ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ యం.శివ కృష్ణ....

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ కేంద్రం లో స్థానిక కలెక్టర్ క్యాంపు ఆఫీస్ దగ్గరలో గల బోథ్ ఎట్ ఆదిలాబాద్ టి జి టి డబ్ల్యూ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం. శివ కృష్ణ విజన్ ఆంధ్ర దిన పత్రిక క్యాలెండర్లను కళాశాల అధ్యాపకులు మరియు లైబ్రేరియన్ తది తరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కళాశాలలో చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని కవరేజ్ చేస్తున్న విజన్ ఆంధ్ర దిన పత్రిక ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి కి, ప్రచురిస్తున్న విజన్ ఆంధ్ర యాజమాన్యానికి సిబ్బందికి ధన్యవాదాలు అని,ఇలాగే మా కళాశాలకు సహకారం అందించాలని



కోరారు.. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రీతం పాటిల్, విఠల్, జి. లక్ష్మణ్, లైబ్రేరియన్ ప్రవీణ్ తది తరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో మమూనురు ఎయిర్పోర్ట్ ను నిర్మించాలి..

మెయింటెనెన్స్.. ఓవర్ హోల్ రిపేర్ (ఎంఓఆర్) సదుపాయాలు ఉండేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జౌళి, ఇతర పరిశ్రమలతో వరంగల్ నగరం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, వరంగల్కు దగ్గరలో రెండేళ్లకోకసారి ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క–సారలమ్మ జాతర మేడారంలో జరుగుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. వరంగల్ ఎయిర్పోర్ట్ ఉమ్మడి వరంగల్తో పాటు ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు కేంద్రంగా ఉంటుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. మామూనూరు నుంచి సాధ్యమైనంత త్వరగా విమాన రాకపోకలు సాగేలా పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం విజ్ఞప్తి చేశారు. ఆ విమానాశ్రయ ఏర్పాటుకు అదనంగా అవసరమైన 249.82 ఎకరాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. వెంటనే అనుమతుల మంజూరు చేయాలని కోరారు. మామూనూరు ఎయిర్పోర్ట్ పనుల ప్రారంభానికి తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను అక్కడకు పంపిస్తానని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హామీ ఇచ్చారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాంరెడ్డి, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీకృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కే.ఎస్.శ్రీనివాస రాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, కేంద్ర పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు 100 ఎకరాలు బదలాయించండి

మంత్రితో సౌత్ బ్లాక్లోని ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి గురువారం భేటీ అయ్యారు. సుస్థిర పట్టణాభివృద్ధి లక్ష్యాలతో పర్యావరణ హితంగా, స్వచ్ఛమైన నీటితో నది ప్రవహించేలా మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపడుతున్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 100 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈసా... మూసీ నదుల సంగమ స్థలిలో 1948లో జాతిపిత మహాత్మా గాంధీ చితభస్మాన్ని నిమజ్జనం చేసిన బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు సీఎం తెలియజేశారు. గాంధీజీ ఆశయాలైన శాంతి, ఐక్యత, సుస్థిరాభివృద్ధి, నిరాడంబర జీవనశైలిని అద్దం పట్టేలా గాంధీ సరోవర్ ప్రాజెక్టును నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టును ప్రపంచస్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మక, పర్యావరణ కేంద్రంగా నిలుపుతామని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్కు సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో శాంతి చిహ్నం, జాతీయ మ్యూజియం, విజ్ఞాన కేంద్రం, చేనేత ప్రోత్సాహక కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కు ఫిబ్రవరి నెలాఖరులో చేసే శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీ కృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కే.ఎస్.శ్రీనివాసరాజు, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతో కృష్ణా-వికారాబాద్ రైలు మార్గం నిర్మించండి

ఢిల్లీ: కృష్ణా–వికారాబాద్ రైలు మార్గాన్ని పూర్తిగా కేంద్ర నిధులతో చేపట్టాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ వ్యయాన్ని మొత్తాన్ని తామే భరిస్తామని ఇప్పటికే తెలియజేసిన విషయాన్ని సీఎం కేంద్ర మంత్రికి గుర్తు చేశారు.

రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్తో పార్లమెంట్లోని ఆయన ఛాంబర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. ఈ మార్గంలోని టేకల్కోడ్ లో లైమ్ స్టోన్ నిక్షేపాలను గుర్తించామని.. సిమెంట్, జౌళి పరిశ్రమల కేంద్రంగా దానిని అభివృద్ధి చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు సీఎం కేంద్ర మంత్రికి తెలియజేశారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంతో పాటు కర్ణాటకలోని పలు సిమెంట్ పరిశ్రమలకు సమీపంలో కృష్ణా ప్రాంతం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. కొడంగల్, టేకల్కోడ్, దౌల్తాబాద్లను పారిశ్రామిక జోన్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం వివరించారు.

హైదరాబాద్–చెన్నై (778 కి.మీ.), హైదరాబాద్–బెంగళూర్ (586 కి.మీ.), హైదరాబాద్–పుణే (556 కి.మీ.) హైస్పీడ్ రైలు కారిడార్లకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపంలో 500 ఎకరాల స్థలం కేటాయిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్కు తెలియజేశారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న శంషాబాద్ నుంచే హైస్పీడ్ రైలు మార్గాలని ప్రారంభించాలని సీఎం సూచించారు. హైదరాబాద్–చెన్నై హైస్పీడ్ కారిడార్ అమరావతి మీదుగా వెళుతుందని, అక్కడి నుంచి బందరు పోర్టుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. దాంతో డ్రైపోర్ట్ నుంచి బందరు పోర్టుకు సరకు రవాణా వేగవంతం అవుతుందని వివరించారు. హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–పుణే హైస్పీడ్ కారిడార్లు శంషాబాద్ నుంచే మొదలు పెడితే అది ట్రై జంక్షన్ అవుతుందని సీఎం రైల్వే మంత్రికి వివరించారు. ఈ మూడు కారిడార్లకు భూ సేకరణ వెంటనే చేపట్టి పనులు ప్రారంభించాలని రైల్వే శాఖ మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలత వ్యక్తం చేశారు. పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాంరెడ్డి, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీకృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కే.ఎస్.శ్రీనివాస రాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, కేంద్ర పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కొల్లాపూర్ ఫిబ్రవరి 12 : ( విజన్ ఆంధ్ర ) : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని రామాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బత్తిని ఎల్లయ్య కుమారుడు బత్తిని బాలయ్య (39) కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుర గౌని నిర్మల నిరంజన్ గౌడ్ గురువారం పరామర్శించారు. అనంతరం 50 కేజీల బియ్యం, రూ,5000లను ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవిష్యత్తులో పార్టీ పరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము గోపాల్ యాదవ్, ఉప సర్పంచ్ పరశురాముడు, వార్డు సభ్యులు బిజ్జుల శేఖర్ రెడ్డి, రాజు, నాయకులు రామస్వామి యాదవ్, ఆకునమోని దర్గయ్య, ఆదెం నిరంజన్, గడ్డం మల్లేష్ యాదవ్ ,మోసం బాలయ్య, గడ్డం కురుమయ్య, చాకలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడాపోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేల విద్యార్థిని ప్రతిభ




బేల, ఫిబ్రవరి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాస్థాయి సీఎంకప్ క్రీడా పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేల...కు చెందిన విద్యార్థిని జి శృతి విశిష్ట ప్రతిభ కనబర్చింది. లాంగ్ జంప్ విభాగంలో మొదటి బహుమతి సాధించగా, రన్నింగ్ పోటీలో రెండవ బహుమతిను అందుకుంది.

విద్యార్థిని సాధించిన ఈ విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము కృష్ణ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు వందన ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# దోమకొండ మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శివరాం మందిర్ ఆలయం...

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (విజన్ఆంధ్ర) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి ఏడు నిర్వహించే శివరాత్రి మహోత్సవాలకు చుట్టూ ప్రాంతాల ప్రజలు వేలాదిగా తరలివస్తారు. దోమకొండలో 12 తేదీ నుండి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శివరాత్రి మహా సందర్భంగా దోమకొండలో వెలిసిన శివరాం మందిర్ ఆలయంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. రథోత్సవాలు, చక్కర తీర్థం, దోమకొండ కోట లోని పురాతన మహదేవుని ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. శివరాత్రి న భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. కోటలో సాంస్కృతిక కార్యక్రమాలు రాత్రి 12 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తారు. ముందస్తుగా ఈ ఉత్సవాల కోసం అదనపు బస్సు సౌకర్యాలతో పాటు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు.

# బెంగళూరు నుండి కడప రైల్వే మార్గంపై కేంద్ర మంత్రిని కలిసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

## ప్రాంత అభివృద్ధికి కీలకమైన రైల్ వే లైన్ ఏర్పాటు చేయాలని వినతి

## రాయలసీమ ప్రాంత అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే సాధ్యం

## రైల్ వే లైన్ ఏర్పాటు పై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గారు

## మంత్రి వెంటా ఎంపీ పురందేశ్వరి గారు, అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్



కడప, ఫిబ్రవరి 12, (విజన్ ఆంధ్ర) కడప నుంచి బెంగళూరు వరకు కొత్త రైల్వే మార్గం ఏర్పాటు చేయాలంటూ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గారితో ఢిల్లీలో సమావేశమై కోరారు. ఈ భేటీలో ఎంపీ పురందేశ్వరి అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెంగళూరు--కడప రైల్వే మార్గం ఏర్పాటు చేస్తే రాయలసీమ ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని కేంద్ర మంత్రికి వివరించారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే సాధ్యం అని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.ప్రాంత ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష అయిన ఈ రైల్వే మార్గాన్ని త్వరితగతిన మంజూరు చేయాలని కోరగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

# కడప విమానాశ్రయం నుంచి విమాన సేవల విస్తరణపై కేంద్ర మంత్రికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వినతి

సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకు సాగుతున్నాం...మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుని ఢిల్లీలో కలిసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి



కడప, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)కడప విమానాశ్రయం నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు విమానాల సేవలను పెంపొందించాలని కోరుతూ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకుసాగుతున్న క్రమంలో, కడప విమానాశ్రయం ద్వారా కడప జిల్లాకు మెరుగైన విమాన కనెక్టివిటీ కల్పిస్తే రాయలసీమ ప్రాంత అభివృద్ధికి, వ్యాపార, పర్యాటక రంగాల పురోగతికి దోహదపడుతుందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు.

# ద్విచక్ర వాహనా చోరీల ముఠా అరెస్ట్

## నలుగురు మైనర్లతో సహా ఏడుగురును అరెస్టు చేసిన సంగెం పోలీసులు

సంగెం ఫిబ్రవరి 12 విజన్ ఆంధ్ర : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పాటు హైదరాబాద్ నగరంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను సంగెం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పట్టుబడిన వారిలో నలుగురు మైనర్లును వున్నారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 15 లక్షల విలువ గల 15 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో నలుగురు మైనర్ నిందితులు కాగా, మరో ముగ్గురు నిందితులు దరాంగుల అంజి, తండ్రి పేరు రవి, వయస్సు 21 హనుమకొండ, ఉర్సు సంతోష్, తండ్రి లింగయ్య 27, జైదా రామ కృష్ణ, తండ్రి రాజయ్య 32, జమ్మికుంట, కరీంనగర్ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, పట్టుబడిన ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో పాటు ఒకే ప్రాంతంలో నివాసం వుండటంతో, తరుచుగా కలుసుకునేవారు. దీనితో వీరి మధ్య స్నేహం కుదరటంతో నిందితులందరు వారికి వచ్చే అదాయంతో మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవారు. దీనితో వారి అదాయం వారి జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ ముఠా పార్కుచేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని విక్రయించడం ద్వారా వచ్చే డబ్బుతో జల్సాలు చేయాలని అనుకున్నారు. దీనితో నిందితులందరు ఓ ముఠా ఏర్పడి వరంగల్ కమిషనరేట్ పరిధిలో పాటు, హైదరాబాద్ నగరంలో తాళం వేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి హన్మకొండ పద్మాక్షమ్మ గుట్ట ప్రాంతంలో రహస్యంగా భద్ర పర్చేవారు. ఈ తరహాలో నిందితులు మొత్తం 15 చోరీలకు పాల్పడగా ఇందులో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు చోరీలకు పాల్పడగా, సంగెం, హసన్‌పర్తి, మీల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చొప్పున ఆరు చోరీలకు పాల్పడగా ,హన్మకొండ ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున, హైదరాబాద్ మడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలను నిందితులు చోరీ చేశారు. ఈ నెల ఒకటవ తారీకున సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆశాలపల్లి గ్రామంలో ఒక ద్విచక్ర వాహనాన్ని నిందితులు చోరీ చేయడంతో, ఈ చోరీపై వాహన యజమాని సంగెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అధికారుల ఆదేశాలతో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చెసి దర్యాప్తు చేపట్టగా పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను గుర్తించిన పోలీసులు గురువారం ఉదయం గవిచర్ల గ్రామ గుండ బ్రహ్మయ్య ఆలయం వద్ద ఎస్.ఐ వంశీ కృష్ణ అధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండ గా చోరీ చేసిన రెండు వాహనాలపై ఆరుగురు నిందితులు ప్రయాణిస్తూండగా అనుమానంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులు ఇచ్చిన సమచారంతో పద్మాక్షి గుట్ట ప్రాంతంలో రహస్యంగా భద్రపర్చిన మిగితా ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితులను పట్టుకొని చోరికి గురైన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కబరిచిన మామునూరు ఏసిపి వెంకట్, పర్వతగిరి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రాజగోపాల్, సిసిఎస్ ఇన్స్‌స్పెక్టర్ రాఘవేందర్, సంగెం ఎస్.ఐ వంశీ కృష్ణ, ఏఏఓ సల్మాన్ పాషా, సంగెం హెడ్ కానిస్టేబుల్ సంతోష్, బాబు, కానిస్టేబుళ్ళు శ్రవణ్, యాకూబ్ పాషా, నవీన్, కార్తీక్ లను డిసిపి అభినందించారు.

# రైతులపై ఎలుగుబంటి దాడి

## -ఒకరు మృతి, ఎనిమిది మందికి గాయాలు

## -సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ గురుస్వామి



తెలంగాణ – మహారాష్ట్ర సరిహ ప్రాంతంలోని నాందేడ్ జిల్లా కిన తాలూకా దయాల్ దన్నూ గ్రామానికి చెందిన పలువురు రైతు తేది:10.02.2026 రాత్రి 10.0 నుంచి 11.00 సమయంలో మొక జొన్న పంటకు నీర అందించేందుకు పొలానికి వెళ్లారు. అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న సర్వే నం.89 వ్యవసాయ భూమిలో ఎలుగుబంటి దత్త బలిరాం జాదవ్ వయస్సు.55 గ్రామం. దయాల్ దన్నూర్ పై దాడి చేసింది. గ్రామానికి చెందిన మరో 8 మంది రైతును కాపాడటానికి వెళ్ళిన సమయంలో అందరి పై దాడి చేసింది. నలుగురు తీవ్రంగా గాయపడగా వారిలో ముగ్గురిని నాందేడ్ లోని ప్రభుత్వ ఆసుపత్రి లో, ఒకరిని సంబాజీ నగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. బోథ్ మండలంలోని సరిహద్దు ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతానికి వెళ్ళవద్దని సూచిస్తున్నాం. అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న గ్రామాల ప్రజలు ఏదైనా ప్రమాదం అనిపిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలి.

# గోపాల్‌రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు గర్వకారణం

## భైంసా నివాసి అనుజ్ శర్మకు సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం



భైంసా:ఫిబ్రవరి 12:విజన్ ఆంధ్ర న్యూస్. భైంసా: గోపాల్‌రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భైంసా మరోసారి తన ప్రతిష్ఠను చాటుకుంది. కళాశాలకు చెందిన బీకాం రెండవ సంవత్సరం చదువుకున్న విద్యార్థి, భైంసా నివాసి అనుజ్ శర్మ సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఆయనకు జమ్మూ కాశ్మీర్‌లో నియామకం లభించడం విశేషం. విద్యార్థి కృషి, పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనకు ఇది ప్రతిఫలంగా నిలిచిందని అధ్యాపకులు తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కే. రఘునాథ్ మాట్లాడుతూ,

“మన కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకోవడం ఎంతో సంతోషకరం. భైంసా ప్రాంతానికి చెందిన అనుజ్ శర్మ జమ్మూ కాశ్మీర్ వంటి కీలక ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా సేవలందించడం మనందరికీ గర్వకారణం. ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలవాలి. మన కళాశాల ఎల్లప్పుడూ విద్యార్థుల ఉన్నతికి కట్టుబడి ఉంటుంది,” అని పేర్కొన్నారు.కామర్స్ విభాగాధిపతి జి. సుధాకర్, డాక్టర్ ఓం ప్రకాష్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ రవికుమార్, డాక్టర్ భీమరావు, డాక్టర్ శంకర్, డాక్టర్ కోసారి సంతోష్, డాక్టర్ కల్పన తదితర అధ్యాపకులు అనుజ్ శర్మను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

విద్యార్థి భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, మిగతా విద్యార్థులు కూడా ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకుని తమ లక్ష్యాలను సాధించాలని ఉపాధ్యాయులు సూచించారు.

ఈ విద్యాసంవత్సరంలోనే కళాశాల నుండి ఇప్పటివరకు ఐదుగురు విద్యార్థులు వివిధ ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు సాధించడం విశేషం. కళాశాల బృందం ఈ విజయాలపై హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపింది.

# కార్మిక--విద్యార్థుల ఐక్య పోరాటం

## భైంసాలో సార్వత్రిక సమ్మె గర్జన



భైంసా: ఫిబ్రవరి 12:విజన్ ఆంధ్ర న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక, విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా భైంసా పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట జరిగిన ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ (ఏఐపీఎస్‌యూ) నిర్మల్ జిల్లా కార్యదర్శి గడపాలి పరమేష్ పాల్గొని ప్రసంగించారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ, టీయూసీఐ, ఏఐటీయూసీ వంటి కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, అలాగే ఏఐపీఎస్‌యూ, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడపాలి పరమేష్ మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం విద్యను, ఉపాధిని సామాన్య ప్రజలకు దూరం చేస్తోందని విమర్శించారు. కార్మికులు, విద్యార్థుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు.

ప్రధాన డిమాండ్లు:

– కార్మిక హక్కులను కాలరాసే నాలుగు కొత్త కార్మిక చట్టాల (లేబర్ కోడ్స్)ను తక్షణమే రద్దు చేయాలి.

– విద్యను వ్యాపారంగా మార్చే జాతీయ విద్యా విధానం--2020ను వెంటనే వెనక్కి తీసుకోవాలి.

– కేంద్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 10 శాతం నిధులు కేటాయించాలి.

– దేశ స్థూల దేశీయోత్పత్తిలో (జీడీపీ) 6 శాతం నిధులను విద్య కోసం ఖర్చు చేయాలి.

– కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 మరియు కనీస పెన్షన్ రూ. 9,000 అమలు చేయాలి.

– విద్యా సంస్థల్లో సామాజిక న్యాయం అమలయ్యేలా యూజీసీ సమానత్వ మార్గదర్శకాలను అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మహేందర్, ఏఐపీఎస్‌యూ నాయకులు లంబాడి రాజారామ్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు.

## జగద్గిరిగుట్టలో ప్రభుత్వ భూములపై

# అక్రమ ఆక్రమణలు

**- ఎమ్మార్వోకు ఆకుల సతీష్ ఫిర్యాదు**

**సర్వే నెంబర్ 348/1లో నిర్మాణాలు, చందాల వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు**

**- ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): జగద్గిరిగుట్ట ప్రాంతంలోని సర్వే నెంబర్ 348/1లో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలపై ఆకుల సతీష్ నేతృత్వంలోని బృందం సంబంధిత ఎమ్మార్వోను కలిసి ఫిర్యాదు చేసింది. ప్రభుత్వానికి చెందిన భూములపై కొంతమంది వ్యక్తులు సంఘాల పేరుతో డబ్బాలు ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, అలాగే చందాలు వసూలు చేస్తున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చినట్లు ఆకుల సతీష్ తెలిపారు. ఈ అంశంపై అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి ప్రభుత్వ భూములను రక్షించాలని ఆయన కోరారు. ప్రభుత్వ స్థలాలపై కొనసాగుతున్న అన్ని అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించడంతో పాటు ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఫిర్యాదు చేసిన స్థానికులపై కొందరు దాడులకు, బెదిరింపులకు పాల్పడే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అలాంటి ఘటనలు చోటుచేసుకుంటే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ స్పష్టం చేశారు. బాధితులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, తమ బృందం పూర్తి అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వ భూములను రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ప్రజా ఆస్తుల పరిరక్షణలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్, మధు, పాండు, అరుణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 నుండి 16 వరకు జరిగే వడ్డాడి లోని శ్రీ స్వయంభు లింబాద్రి లక్ష్మీనరసింహస్వామి జాతర

తాంసి, ఫిబ్రవరి 12,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని వడ్డాడి గ్రామం లో 14 నుండి 16 వరకు జరిగే శ్రీ స్వయంభు లింబాద్రి లక్ష్మీనరసింహస్వామి జాతరకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ని ఆహ్వానించిన శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆహ్వానం పలికారు

# కృత్రిమ మేధస్సు--డిజిటల్ సాంకేతికతలపై ఘనంగా అంతర్జాతీయ సదస్సు ముగింపు

## రెండు రోజుల పాటు 100 మంది పరిశోధకుల పత్రాల ప్రదర్శన -- విద్యా, స్టార్టప్, ఇన్నోవేషన్ దిశగా కీలక చర్చలు

కొంపల్లి, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): శివ శివాని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో బుధవారం ప్రారంభమైన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం ఘనంగా ముగిసింది. కృత్రిమ మేధస్సు, డిజిటల్ సాంకేతికతలపై కేంద్రీకృతమైన ఈ సదస్సు విద్యా, పరిశోధన రంగాల్లో సరికొత్త దిశానిర్దేశాన్ని అందించింది.

దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి సుమారు వందమంది పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. వివిధ రంగాలకు చెందిన నిపుణులు తమ అనుభవాలను పంచుకుంటూ సాంకేతిక పరిజ్ఞానం సమాజ అభివృద్ధికి ఎలా తోడ్పడగలదో విశదీకరించారు. విద్యా వ్యవస్థలో భవిష్యత్ మార్పులు, కోర్సు రూపకల్పనలో నవీనత, పరిశోధన సంస్కృతి బలోపేతం, స్టార్టప్ సంస్కృతి ప్రోత్సాహం, ఇన్నోవేషన్ హబ్‌ల స్థాపన వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. సాంకేతికతను సమాజానికి మేలు చేసే విధంగా వినియోగించాల్సిన అవసరాన్ని నిపుణులు ప్రస్తావించారు.

సమారోహ ముగింపు కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శైలేష్ సంపతి, అసోసియేట్




వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, డైరెక్టర్ ఇంచార్జి డాక్టర్ ఎన్ ఆర్ కె ఎస్ చక్రవర్తి పాల్గొని సదస్సు విజయవంతం కావడానికి కృషి చేసిన సమన్వయకర్తలు, అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

ఈ సదస్సు ద్వారా విద్యా సంస్థల్లో పరిశోధనాత్మక దృక్పథం మరింత బలపడుతుందని, భవిష్యత్తు సాంకేతిక మార్పులకు విద్యార్థులు సన్నద్ధమవుతారని నిర్వాహకులు పేర్కొన్నారు.

## జగిత్యాల కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు

జగిత్యాల ఆర్ సి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) మల్యాల పోలీస్ స్టేషన్‌లో నమోదైన పాత కేసు విచారణలో భాగంగా గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు జగిత్యాల కోర్టుకు హాజరయ్యారు.
??గత 2022లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మల్యాల ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించిన రహదారి దిగ్బంధం కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఈ నిరసనపై అప్పట్లో మల్యాల పోలీసులు కేసు నమోదు చేశారు.

## బోంద్రేట్ గ్రామంలో ప్రారంభమైన ఉపాధి హామీ పనులు



తానూర్, ఫిబ్రవరి 12(విజన్ ఆంధ్ర): మండలంలోని బోంద్రేట్ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు గురువారం ప్రారంభమయ్యాయి, స్థానిక సర్పంచ్ రవీందర్ పటేల్ సిందే ఈ పనులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అధికారికంగా శ్రీకారం చుట్టారు, గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఈ పథకం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మతీన్, టీఏ పోశెట్టి, ఉపసర్పంచ్, నాయకులు నాగ్నాథ్ పటేల్, వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## 2లక్ష 50 వేలు రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల ఫిబ్రవరి 12(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు మల్దకల్ మండలం కేంద్రానికి చెందిన కే. సుధాకర్ తండ్రి కే. లక్ష్మన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 50 వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మల్దకల్ మాజీ ఎంపీటీసీ లక్ష్మన్న, నాయకులు తిమ్మరాజు, ప్రభాకర్, పరశురాముడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

### సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర ) : కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల పట్ల మొండి వైఖరి నశించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పఎఫ్ వంటి సౌకర్యం కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలన్నారు. కార్మిక రక్షణ చట్టం తేవాలని సూచించారు. కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మెను




మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామేల్, పార్టీ మండల కార్యదర్శి బుగ్గరాములు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న, చింతపట్ల ఎల్లెశ్, సీఐటీయూ మండల కన్వీనర్ పి.జగన్, మహేష్, యాదగిరి, ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు మస్కు అరుణ, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు బాలమణి, రాధా, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కృషి చేస్తా

ముధోల్:12ఫిబ్రవరి:విజన్ ఆంధ్ర న్యూస్.) ముధోల్ మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శ్రీకారం చుట్టారు. గురువారం మండలంలోని కోటి 37 లక్షల నిధులతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు.మండలంలోని రామ్ టెక్, మచ్కల్, ముద్గల్,సరస్వతి నగర్ బోరిగాం, చింతకుంట తండా గ్రామాల్లో మంజూరైన వివో బిల్డింగ్, అంగన్వాడి భవనాలు, సిసీ రోడ్ల నిర్మాణానికి మంజూరైన నిధులతో పనులను ఎమ్మెల్యే ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అదేవిధంగా చింతకుంట గ్రామంలో పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు సమకూరేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ కుమార్, ఎం పి ఓ చంద్రశేఖర్, సర్పంచ్



లు ఆత్మ స్వరూప్, కల్లెడ కిష్టయ్య, నాయకులు పట్టేపురం మోహన్ రెడ్డి, లక్ష్మీ నర్సగౌడ్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్‌లో పారిశుధ్య కార్మికుల ధర్నా

### - ప్రతి కార్మికునికి నెలకు 26వేల జీతం ఇవ్వాలి

నర్సాపూర్ 12ఫిబ్రవరి (విజన్ఆంధ్ర)నియోజకవర్గం లోని హత్నూర పరిధిలో దౌల్తాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం నాడు సంగారెడ్డి జిల్లా జ×ుఖ ఆదర్వం లో గ్రామ పంచాయతీ వర్కర్ల ధర్నా చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదు దయచేసి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మా గ్రామ పంచాయతీ వర్కర్ల మీద దయ ఉంచి వెంటనే పెండింగ్ ఉన్న జీతాలు వెయ్యాలని కోరుతున్నాం అదే విధంగా హై కోర్ట్ తీర్పు మేరకు 26000/- వేల జీతాలు ఐవ్వాలని కోర్ట్ తీర్పు ఇచ్చిన ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ మంత్రి సీతక్క ఇచ్చిన హామీల మేరకు వెంటనే 26000/-వేల జీతాలు ఇవ్వాలని కోరుతున్నాం పొద్దున్న లేచి గ్రామాన్ని పరిశుభ్రతతో



అద్దంలచేస్తే పరిశుద్ధ కార్మికులకు జీతాలు ఆపి ఇబ్బంది పెడుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి వెంటనే జీతాలు ఇవ్వాలని కోరుతున్నాము.ఈ ధర్నా కార్యక్రమంలో మండల్ లోని అన్ని గ్రామాల పరిశుద్ధ కార్మికులు సిఐటియు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కార్మిక వ్యతిరేక విధానాలు వెంటనే రద్దు చేయాలి

### –ముస్తాబాద్‌లో వామపక్షాల ర్యాలీ, ధర్నా

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక కోడ్‌లు, ఉపాధిహామీ పథక కుదింపు, విద్యుత్ బిల్లు--2025 సవరణలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముస్తాబాద్ మండల కేంద్రంలో వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమం ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా కొనసాగి, అనంతరం ధర్నాగా మారింది. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ), ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్), సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్



(సీఐటీయూ) తదితర వామపక్ష సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు, ఏఐటీయూసీ మిద్దమీన్స్ జిల్లా కార్యదర్శి మీసా లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గీత బిక్షపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు కార్మిక కోడ్‌లు పూర్తిగా కార్మికుల హక్కులను హరించేలా ఉన్నాయని విమర్శించారు. ఇవి కార్మికుల జీవనాధారాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు.అదే విధంగా విద్యుత్ బిల్లు--2025 సవరణల ద్వారా రైతులు, వినియోగదారులపై అదనపు భారం మోపే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు.ఉపాధిహామీ పథకానికి కేటాయింపులు తగ్గించి, పేర్లు మార్చడం ద్వారా గ్రామీణ కార్మికుల కడుపు కొట్టే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం ఇదే విధంగా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు కొనసాగిస్తే రానున్న రోజుల్లో ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నాలో అమాలి కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా షిరిడి సాయి బాబా మందిరం 33 వ వార్షికోత్సవ వేడుకలు



యాదాద్రి ఫిబ్రవరి 10 వలిగొండ (విజన్ ఆంధ్ర) శ్రీ షిరిడి సాయి బాబా మందిరం 33 వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ సాయిబాబా సేవకుడు డాక్టర్ దశరథ ఆలయం చైర్మన్ ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద శ్రీ సాయిబాబా మందిరంలో నగర సంకీర్తన, బాబా వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు మరియు మంగళ హారతులు, ప్రవచనాలు వంటి కార్యక్రమాలను నిర్వహించారు. బాబావారు ప్రత్యేక అలంకారంతో వచ్చిన భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం రూపాని మౌనిక సురేష్ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారి కృప పాతులయ్యారు. ఈ కార్యక్రమంలో కొండూరు నాగేష్ భాస్కర్ సాయి మాటూరి కిట్టు పారుపల్లి నరసింహ ఆర్ఐ కరుణాకర్ రెడ్డి బీసీ సంఘం మండలాధ్యక్షుడు సాయిని యాదగిరి డాక్టర్ యాదగిరి మారగోని నరసింహ మారగోని నరసింహ చంద్రయ్య సెట్ పబ్బు స్వామి గౌడ్ భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## లాలయ్య కుటుంబానికి లకావత్ గిరిబాబు పరామర్శ



కారేపల్లి,ఫిబ్రవరి (12 విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండల కేంద్రంలోని రజక కాలనీకి చెందిన జూపల్లి లాలయ్య (42) రెండు రోజుల క్రితం ఇల్లందు కరెంట్ ఆఫీస్ ఏరియా సమీపంలో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు గురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లాలయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# పోతుగల్ జడ్పీహెచ్ఎస్ ప్లాటినం జూబ్లీకి విరాళాలు

### దాతలకు పాఠశాల యాజమాన్యం అభినందనలు

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రేపు (తేదీ: 13-02-2026, శుక్రవారం) నిర్వహించనున్న ప్లాటినం జూబ్లీ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు దాతలు విరాళాలు అందజేశారు. 1996--97 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ. 20,500 విరాళంగా అందజేశారు. యూత్ లీడర్ కావటి మహిపాల్ వారి కూతురు విప్లవ స్వేచ్ఛ జన్మదినాన్ని పురస్కరించుకుని రూ. 10,000, పోతుగల్ క్వీన్స్ కిట్టి పార్టీ గ్రూపు సభ్యులు రూ. 6,003, మామిండ్ల రాజు (కానిస్టేబుల్) రూ. 5,000, గన్నె సుమన్ రూ. 5,000 చొప్పున పాఠశాలకు విరాళాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురభి రాధాకిషన్ రావు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ, ఉప సర్పంచ్ కోల కృష్ణ, వార్డు సభ్యులు జంగ రాజు,



సుకన్య, యువ నాయకులు తోట ధర్మేందర్ తదితరులు విరాళదారులను ప్రత్యేకంగా అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు తమ బడికి బాసటగా నిలవాలని ఈ సందర్భంగా పలువురు పిలుపునిచ్చారు.

# తునికి నల్ల పోచమ్మ ఆలయ ఆదాయం 52 లక్షల 80,వేలు

కౌడిపల్లి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం పర్యవేక్షణ అధికారి రవికుమార్, ఆలయ ఈవో రంగారావు ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు.

ఈ వేలంలో కొబ్బరికాయల టెండర్ 18 లక్షల 35 వేలు తునికి గ్రామానికి చెందిన తాళ్ల వెంకటరెడ్డి, దక్కించుకున్నాడు ఒడి బియ్యం, అమ్మవారి చీరలు వేలం పాటను ఎనిమిది లక్షల 5 వేలు తునికి గ్రామానికి చెందిన రామ్ కిషోర్ రెడ్డి దక్కించుకున్నాడు .ఆలయ ప్రాంగణంలోని మడిగలు (షెటర్స్ ) . ఈ వేలం పాటలో ఒకటవ షెట్టర్ ను తునికి గ్రామానికి చెందిన చెల్లా ప్రశాంత్ ,3,లక్షల 5 వేలకు దాక్కించుకున్నాడు. 2 వ షేటర్. మూడు లక్షల 15 వేలకు గ్రామానికి చెందిన మల్లేశం , దక్కించుకున్నాడు. మూడవ షట్టర్ 3 లక్షల 80 వేలకు తునికి గ్రామానికి చెందిన మధుసూదన్ గౌడ్ దక్కించుకున్నాడు. అలాగే నాలుగవ షటర్ ( డబ్బా) రెండు లక్షల 35 వేల రూపాయలకు తునికి గ్రామానికి చెందిన భిక్షపతి దక్కించుకున్నారు.



టెంట్ హౌస్ వేలంపాటను 13 లక్షల 60 వేల కు తునికి గ్రామానికి చెందిన మాణిక్య రెడ్డి దక్కించుకున్నాడు, వెహికల్ పార్కింగ్ వేలం పాటలో 45 వేలకు తునికి గ్రామానికి చెందిన మధు దక్కించుకున్నాడు, ఈ ఆదాయాన్ని బ్యాంకులో జమ చేయడం జరుగుతుందని ఈవో రంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, సాయ గౌడ్ ,గ్రామ పెద్దలు కొండల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, మాణిక్య రెడ్డి, చెల్ల మల్లేశం, సాయిలు ,మహేందర్ రెడ్డి మధు గౌడ్ ,ప్రవీణ్ గౌడ్, వీరేశం గౌడ్ ,గ్రామ ప్రముఖులు టెండర్ పటాదారులు పాల్గొన్నారు.

## ఘనంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ**

**- దూలపల్లి పోచంపల్లిలోని అనాథ, వృద్ధాశ్రమంలో 55 మంది నివాసితులకు దుస్తులు, పండ్ల పంపిణీ**



దుండిగల్, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దుండిగల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కమిషనరేట్ సేవలను స్మరించుకున్నారు. అనంతరం దుండిగల్ పోలీస్ సిబ్బంది దూలపల్లి పోచంపల్లిలోని "పల్లవి అనాథాశ్రమం, వృద్ధాశ్రమం, మానసిక వికలాంగుల ఆశ్రమం"ను సందర్శించారు. అక్కడ నివసిస్తున్న 55 మంది ఆశ్రమ వాసులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఆశ్రమంలోని వృద్ధులు, అనాథలు, మానసిక వికలాంగులతో కలిసి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బందికి హృదయాన్ని హత్తుకునే అనుభూతిని కలిగించగా, ఆశ్రమ వాసులు కూడా పోలీసుల సేవాస్ఫూర్తిని అభినందించారు. ఈ వేడుకలు అందరికీ చిరస్మరణీయంగా నిలిచిపోయాయి.

# కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా బాచుపల్లి మండలంలో సమ్మె ఉధృతి

**కార్మిక, రైతు సంఘాల పిలుపుతో ప్రగతి నగర్‌లో ర్యాలీ**

**- నాలుగు కార్మిక కోడ్లు, విత్తన**

**-విద్యుత్ బిల్లుల రద్దు డిమాండ్; కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని గళమెత్తిన కార్మికులు**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): కేంద్ర కార్మిక, రైతు సంఘాల దేశవ్యాప్త పిలుపు మేరకు బాచుపల్లి మండలంలో గురువారం సమ్మె ఉధృతంగా జరిగింది. వివిధ రంగాల కార్మికులు, ఉద్యోగులు, రైతు సంఘాల ప్రతినిధులు, విద్యార్థి--యువజన సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు.

సమ్మెలో భాగంగా ప్రగతి నగర్‌లోని సుందరయ్య భవన్ నుండి మోరు మార్కెట్, బతుకమ్మ కుంట మీదుగా కోతుల బొమ్మ సెంటర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సుమారు 350 మందికి పైగా కార్మికులు, ప్రజలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర నాయకులు పి. సత్యం, ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, ఐఎన్‌టియుసి బాచుపల్లి మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, టూప్రా మండల అధ్యక్షుడు వెంకట్రాజ్యం, సిఐటియు జిల్లా నాయకులు వెంకట్రామయ్య, ఏఐటియుసి మండల నాయకులు దస్తగిరి తదితరులు ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్లుగా మార్చిందని వారు విమర్శించారు. ఈ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టాన్ని కఠినంగా అమలు చేసి ప్రతి కార్మికునికి నెలకు రూ. 26,000 కనీస వేతనం ఇవ్వాలని కోరారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. జాతీయ విత్తన బిల్లు ద్వారా విత్తన రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని, విద్యుత్ సవరణ చట్టం ద్వారా స్మార్ట్ మీటర్ల అమలు పేరుతో ముందస్తు బిల్లుల వసూళ్లు, ఉచిత విద్యుత్ పరిమితి వంటి చర్యలు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో విదేశీ పెట్టుబడులను విస్తృతంగా







అనుమతించడం, బ్యాంకింగ్, బీమా రంగాల్లో సంస్కరణల పేరుతో ప్రైవేటీకరణకు దారితీసే విధానాలను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. కార్మికుల, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, ఇతర కార్మిక సంఘాల నాయకులు, పెన్షనర్లు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో ఆనంద్

బాన్సువాడ ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర). ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రవేశపెట్టిన ఇందిర ఇండ్ల నిర్మాణ పనులను గురువారం బాన్సువాడ మండల అభివృద్ధి అధికారి ఆనంద్ పరిశీలించారు. మండల పరిధిలోని రాంపూర్ తండా లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు స్లాబ్ లెవెల్ వరకు తొందరగా పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ. ప్రభుత్వము ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేస్తే బిల్లులను త్వరగా అందజేయడం జరుగుతుందని అని తెలిపారు. ప్రభుత్వము మంజూరు చేసిన ఇంద్ర మహిళను లబ్ధిదారులు తొందరగా నిర్మాణ పనులను ప్రారంభించాలని లబ్దిదారులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి చేయాలి

### -- సీపీఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ

కారేపల్లి,ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) : దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా మాదారం గ్రామంలో స్వచ్ఛందంగా సమ్మె చేసి నిరసన తెలిపారు. ఈ సమ్మెలో డోలమైట్,బ్యాంకులు,ఆటో కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు ఈ సమ్మెలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ మాట్లాడుతూ ...అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే ముందు తరాల కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది అన్నారు. దేశ ప్రజలు,కార్మికుల సంక్షేమం కంటే కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే వీరికి ముఖ్యమన్నారు. ఈ లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మిక హక్కులు కాలరాయబడతాయనీ, వీటిని తిప్పికొట్టవలసిన బాధ్యత కార్మిక



వర్గంపై ఉందన్నారు. లేకపోతే కార్పొరేట్ శక్తులకు కార్మిక వర్గం కట్టు బానిసలుగా తయారయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు రాయల రామారావు,వీరు నాయక్, సీపీఐ నాయకులు పోతన బోయిన సహదేవ్, పోతనబోయిన రవి, షేక్ జానీ,అజ్మీర బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ నీ పరామర్శించిన పోచారం



బాన్సువాడ ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర). మాజీ ఎంపీపీ పుప్పాల శంకర్ ని గురువారం నిజాంబాద్ ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ హెగ్డోల్లి గ్రామం పుప్పాల శంకర్ ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు. శంకర్ ఈ నెల 8 న టూవీలర్ తో రోడ్డు ప్రమాదం లో గాయపడ్డారు, నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని వెల్ నెస్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న శంకర్ ఆరోగ్య పరిస్థితి ని ఆసుపత్రి లో వైద్యుల తో వాకబు చేసి మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల కు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి ధైర్యం చెప్పారు. పోతంగల్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

### -- బీఆర్ఎస్ శ్రేణుల నిరసన ధర్నా

తుంగతుర్తి ఫిబ్రవరి 12( విజన్ ఆంధ్ర) : తుంగతుర్తి: యాసంగి పంటకు ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. గతంలో కేసీఆర్ పాలనలో వరి నాట్లు వేయకముందే రైతు బంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసేవారని, ప్రస్తుతం మాత్రం ఓట్ల సమయంలో మాత్రమే డబ్బులు వేస్తామని చెప్పి, ఇప్పుడు వాటిని కూడా నిలిపివేసే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. గత బకాయిలతో పాటు ఈ యాసంగి పంటకు ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప మండల పరిషత్ అధ్యక్షుడు దొంగరి శ్రీనివాస్, సర్పంచులు తప్పెట్ల యెల్లయ్య, మాతంగి వెంకటమ్మ, కరుణాకర్, మండల నాయకులు మల్యాల రాములు, గుడిపాటి వీరయ్య, కడారి దాసు, మట్టిపెల్లి వెంకట్, గోపగాని రమేష్, షేక్ యాకూబ్, గ్రామ శాఖ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, మల్లెపాక రాములు, జటంగి రవి, పాందవుల మహేష్, సిమ్హాద్రి, కరుణాకర్, భాస్కర్, రమేష్, వెంకన్న, ఉప్పుల నాగమల్లు, కొండగడుపుల నాగయ్య, సోమేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు

### జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) : మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కోసం రెండవ ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది కేటాయింపును పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. గురువారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్లో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గద్వాల్, అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీలలో మొత్తం 76 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించేందుకు 76 మంది సూపర్వైజర్లు,152 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు కలిపి మొత్తం 228 మంది సిబ్బందిని రెండవ ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి టీమ్లో ఒక సూపర్వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఉ ండే విధంగా మొత్తం 76 టీమ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ అధికారుల కేటాయింపులో పూర్తి పారదర్శకతను పాటిస్తూ ఎన్ఐసీ సాఫ్ట్వేర్ ద్వారా ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు వెల్లడించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని



ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎన్నికల సిబ్బంది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌంటింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి:జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఫిబ్రవరి 12(విశాలాంధ్ర న్యూస్): తూప్రాన్, నర్సాపూర్, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్ లతో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియమాలను పాటించి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరగాలన్నారు.
కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని,రేపు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అయితుందన్నారు.
ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శాంతి భద్రతకు భంగం కలుగకుండా చర్యకు చేపడుతున్నామన్నారు.




కౌంటింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, మెదక్ డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాధ కిషన్,తహశీల్దార్లు,మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

## శ్రీ కామేశ్వరీదేవి సమేత సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవముల జాతరకు రండి...

### – మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేత..

మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఫిబ్రవరి 12(విశాలాంధ్ర న్యూస్): మెదక్ జిల్లా శంకరంపేట్ ఆర్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఈనెల 15 వ తేదీన ఆదివారం రోజున నిర్వహించే శ్రీ కామేశ్వరీదేవి సమేత సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవముల జాతర మరియు 77వ వార్షికోత్సవానికి రావాల్సిందిగా మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి గారిని వారి నివాసం హైదరాబాద్ కొంపల్లిలో గురువారం శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు,ఆలయ కమిటీ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ కామేశ్వరీదేవి సమేత సంగమేశ్వర



స్వామి బ్రహ్మోత్సవముల జాతర ఆలయ వార్షికోత్సవానికి రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ ప్రవీణ్, శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# భర్త, మరిది వేధింపులతో యువతి ఆత్మహత్య

**కంపల్లిలో విషాదం -- ఫోన్‌లో బాధ వెల్లగక్కి ఉరివేసుకున్న మహిళ**



పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): భర్త, మరిది తరచూ వేధింపులకు గురిచేయడంతో మనస్తాపానికి గురైన ఓ వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంపల్లి ప్రాంతంలో బుధవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కామారెడ్డి జిల్లా అప్పాపూర్ గ్రామానికి చెందిన దుబ్బయ్యతో 2008 సంవత్సరంలో బాధిత యువతికి వివాహం జరిగింది. దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఉపాధి నిమిత్తం కుటుంబం కొంపల్లిలోని అశ్విని కాలనీ రోడ్డులో నివసిస్తోంది. ఇటీవలి కొన్ని నెలలుగా భర్త దుబ్బయ్యతో పాటు అతని అన్న కోడలు కలిసి యువతిని తరచూ కొట్టి వేధిస్తున్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని బాధితురాలు అప్పుడప్పుడు తన తల్లిదండ్రులకు తెలియజేస్తూ వచ్చిందని సమాచారం. ఈ క్రమంలో బుధవారం ఉదయం సమయంలో బాధితురాలు తన తల్లికి ఫోన్ చేసి, "భర్త , మరిది తీవ్రంగా కొడుతున్నారు, ఈ బాధ భరించలేకపోతున్నాను" అంటూ ఆవేదన వ్యక్తం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే కుటుంబ సభ్యులు కొంపల్లిలోని ఆమె నివాసానికి చేరుకోగా, ఇంటి తలుపులు లోపల నుంచి మూసివేసి ఉండటాన్ని గమనించారు. అనుమానం వచ్చి తలుపులు బలవంతంగా తెరిచి చూడగా, బాధితురాలు సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను దింపి సమీప ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. భర్త, అతని కుటుంబ సభ్యుల వేధింపుల కారణంగానే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని మృతురాలి బంధువులు ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంబంధిత చట్టపరమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# మెగా కంటి శస్త్ర చికిత్స

## - సర్పంచ్ వెంపటి రామారావు

నడిగూడెం,ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): సిరిపురం గ్రామంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ (కోదాడ) ఆధ్వర్యంలో గురువారం మెగా కంటి శస్త్ర చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ వెంపటి రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం"అనే సూక్తి ప్రకారం కళ్ళు మన శరీరంలో అత్యంత ముఖ్యమైనవని,కళ్ళు ఆరోగ్యంగా ఉంటే అన్నీ ఉన్నట్లేనని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో సుమారు 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించగావారిలో 80 మందిని శస్త్ర చికిత్సల కోసం గుర్తించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాసాని విమల వెంకటేశ్వర్లు,పంచాయితీ కార్యదర్శి రాంపెల్లి సతీష్, మాజీ ఎంపీటీసీ కస్తూరి లక్ష్మయ్య, వైస్ సర్పంచ్ కొత్తపల్లి రమేష్,నాయకులు వాటికూటి చలపతి,యుగంధర్ రెడ్డి, రేలా ఇంద్రారెడ్డి, స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కొండలే రవికుమార్,ఒరుగంటి వెంకటేశ్వర్లు,చీదెళ్ల హన్మంతరావు,ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ్ రాజశేఖర్, ఒరుగంటి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**- ప్రజా భద్రతలో పోలీసుల పాత్రపై అవగాహన**

**- యువతకు చెడు వ్యసనాలపై హెచ్చరికలు**

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని కైలాస హిల్స్ కాలనీలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా భద్రత పరిరక్షణలో పోలీసుల పాత్రను అధికారులు వివరించారు. కమిషనరేట్ స్థాపన అనంతరం సైబరాబాద్ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో ముందంజలో నిలుస్తూ ఆధునిక సాంకేతికత వినియోగంతో నేరాల నియంత్రణలో విశేష ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే భద్రతా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఆకట్టుకునే సాంస్కృతిక ప్రదర్శనలు అందించారు. దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికల ద్వారా సమాజంలో శాంతి, ఐక్యత, క్రమశిక్షణ ప్రాముఖ్యతను ప్రతిబింబించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక రంగాల వైపు దృష్టి సారించాలని పోలీసులు సూచించారు. మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు వంటి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, విద్యార్థులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. చివరగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24 ఏళ్ల ప్రస్థానాన్ని స్మరించుకుంటూ ప్రజా భద్రతకు కట్టుబడి ఉన్నామని అధికారులు పేర్కొన్నారు.

# 50 కోట్లతో మూడో ఆక్వా కల్చర్ కేంద్రం ఏర్పాటు

**- రాష్ట్ర మత్స్యశాఖ క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**- ముదిరాజ్ లకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి**

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి**

**- అచ్చంపేట పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు**

**శంకుస్థాపనలు చేసిన మంత్రి ఎమ్మెల్యే వంశీకృష్ణ**



అచ్చంపేట ఫిబ్రవరి 12( విజన్ ఆంధ్ర ): అచ్చంపేటలో 50 కోట్ల రూపాయలతో రాష్ట్రంలో మూడో ఎక్కువ కల్చర్ కేంద్రం ఏర్పాటు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేరినట్లు రాష్ట్ర మత్స్యశాఖ క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు గురువారం అచ్చంపేట పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమాలను అచ్చంపేట ఎమ్మెల్యే కృష్ణతో కలిసి మంత్రి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించారు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకుందామని అన్నారు ముదిరాజులకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఆయన పేర్కొన్నారు ముదిరాజులను బిసి-డి నుంచి బీసీఏకి మార్చే అంతవరకు పోరాటం కొనసాగుతుందన్నారు పండుగ సాయన్న స్ఫూర్తితో ముందుకు వెళ్తామని మంత్రి శ్రీహరి అన్నారు చంద్ర సాగర్ వద్ద 100 ఎకరాల్లో ఆక్వా కల్చర్ కేంద్రమును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఇందుకోసం ఎమ్మెల్యే వంశీకృష్ణ చెరువుతో ఇక్కడ కేంద్రం ఏర్పాటుతో బడుగు బలహీన వర్గాల్లో ప్రజలు ఎంతో అభివృద్ధి చెందారని అన్నారు అదేవిధంగా ముదిరాజులకు 88 వేల చేప పిల్లలను దిగుమతి చేయడం జరుగుతున్నారు చెరువులో చేపకులను వదిలి ముదిరాజుల కుటుంబాలు అభివృద్ధి చెందాలని ముదిరాజులు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి సామాజికంగా ఎదగాలని మంత్రి సూచించారు ముదిరాజుల కుటుంబాల పిల్లలు ఉన్నత విద్య అభ్యసించేందుకు ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు గతంలో ఏ ప్రభుత్వం కూడా ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం మొదటి సారి అని ఆయన అన్నారు అచ్చంపేట నియోజకవర్గం లోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు దిండి ప్రాజెక్టును కూడా అభివృద్ధి చేసి మత్స్య కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో తోడ్పడుతుందన్నారు అచ్చంపేట నియోజకవర్గం లో వద్ద చంద్రసాగర్ మత్స్య కార్మికులతో మంత్రి సమావేశమై వాళ్ళ అంశాలపై చర్చించారు అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో పాలశీద్రీకరణ కేంద్రాన్ని స్థాయిని పెంచి పాల ఉత్పత్తిని అభివృద్ధి చేసేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు అచ్చంపేట పట్టణంలో రాజు మినీ ఎన్టీఆర్ స్టేడియం ను కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు అచ్చంపేట పట్టణంలో వివిధ కాలనీలో ఎమ్మెల్యేతో కలిసి మంత్రి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పాల కేంద్రం చైర్మన్ నరసయ్య యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ రామనాథం కాశన్న యాదవ్ చంద్రమోహన్ నాయకులు కార్యకర్తలు మత్స్య కార్మిక శాఖ అధికారులు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యూరియా యాప్ ను రద్దు చేయాలని ధర్నా

నడిగూడెం, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): యూరియా యాప్ రద్దు చేయాలని రైతులు గురువారం మండల కేంద్రంలో పిఏసిఎస్ ముందు రాస్తారోకో,ధర్నా నిర్వహించారు. యూరియా పొందేందుకు యాప్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే యూరియా సరఫరా చేయాలని కోరారు. సకాలంలో యాప్ లో నమోదు కావడం లేదని రైతులు రాస్తారోకో నిర్వహించారు. సాంకేతిక సమస్యలు,నెట్వర్క్ సమస్యలతో యూరియా కట్టలు పొందలేకపోతున్నామని, స్లాట్ బుక్ చేసిన సెకండ్ లోనే నో స్టాక్ చూపిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే యాప్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా చేసిన వారిలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ,గుండు శ్రీను,నక్క సైదులు, జాన్మియా,వందనపు చంద్రమోహన్,గునుగుంట్ల పోతురాజు,గునుగుంట్ల బుచ్చిరాజు,వట్టి మహేష్, నక్క మహేష్,మెడిసిన మెట్ల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 18న దేవునిఎర్రవల్లిలో 'మామిడి' రైతులకు అవగాహన

చేవెళ్ల,ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి వార్డులో ఈ నెల 18వ తేదీన రైతులకు మామిడి పంట పూత, యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దేవునిఎర్రవల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి రమ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు, రైతు అయిన చింపుల సత్యనారాయణ రెడ్డి మామిడి తోటలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి కె.సురేష్, కేవీకే శాస్త్రవేత్త జి.శ్రీకృష్ణ, ఉద్యాన శాఖ చేవెళ్ల డివిజన్ అధికారి కీర్తి కృష్ణ హాజరై రైతులకు మామిడి పంటలో పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులపై వివరించనున్నారు. రైతులు సకాలంలో హాజరై ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఈవో కోరారు.

# ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేస్తే సహించం

## ఇంద్రవెల్లి కాంగ్రెస్ నాయకులు



ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ప్రెస్ మీట్ మాట్లాడుతూ గౌరవ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు.

గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి చొరవతో గౌరవ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గారు కష్టపడి ఈ ప్రాంతంలో తీసుకువచ్చిన 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయించడంతో బీఆర్ఎస్ పార్టీ జాన్సన్ నాయక్ మరియు బీజేపీ పార్టీ రాథోడ్ రితీష్ ఏజెన్సీ ప్రాంతం లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేయడమే వారి లక్ష్యంగా కుట్ర చేస్తున్నారని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధి సర్పంచులు ఉప సర్పంచులు మాజీ జెడ్పిటిసి మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12,(విజన్ ఆంధ్ర): ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.

మహబూబాబాద్ జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్, కేసముద్రం, తొర్రూర్, మరిపెడ కేంద్రాలలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 163 దీనీూూ (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సెక్షన్ శుక్రవారం ఉదయం 6 గంటల నుండి శనివారం ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటుందని స్పష్టం చేశారుధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, సభలు, సమావేశాలు, టపాకాయలు కాల్చడం, విజయోత్సవ ర్యాలీలుపూర్తిగా నిషేధించబడినవని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓట్ల లెక్కింపునకు హాజరయ్యే అభ్యర్థులు, వారి ఏజెంట్లు నిషేధిత వస్తువులు అగ్గిపెట్టెలు, లైటర్లు, ఇంక్ బాటిల్స్, పేలుడు పదార్థాలు లేదా భద్రతకు హానికరమైన ఎలాంటి వస్తువులు లెక్కింపు కేంద్రంలోకి తీసుకురా కూడదని తెలిపారు. తనిఖీలు నిర్వహించే సిబ్బందికి పూర్తిగా సహకరించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికే లెక్కింపు కేంద్రంలో ప్రవేశం కల్పించబడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలు, అభ్యర్థులు మరియు రాజకీయ నాయకులు ఎన్నికల నియమావళిని గౌరవించి శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు.

# కనీసవేతనం అందించాలి...

## కార్మిక సంఘాల జేఏసీ..

బోధన్, ఫిబ్రవరి12 (విజన్ ఆంధ్ర) : దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం పట్టణంలో వివిధ రంగాల కార్మికులతో అంబేద్కర్ చౌరస్తా నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కార్మికులనుద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు జంబిశెట్టి శంకర్ గౌడ్, ఐఫ్ టియు జిల్లా అధ్యక్షులు పుట్ట వరదయ్య లు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలని, కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయడాన్ని మానుకోవాలన్నారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని పథకానికి నిధుల్లో కోత విధించడం దుర్మార్గమన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. అమెరికా,యూరప్ దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛ వ్యవసాయ ఒప్పందం,భారత రైతాంగానికి తీరని నష్టం చేస్తుందని ఒప్పందాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని కార్మికుల కు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి ఐటియు జిల్లా సీనియర్ నాయకులు కుమారస్వామి, ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, బిఎల్ టియు జిల్లా నాయకులు దాల్ మల్క పోశెట్టి, లక్ష్మణ్ గౌడ్, నారాయణ గౌడ్, వినోద్ వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**- ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం**



షాబాద్, ఫిబ్రవరి 12(విజన్ ఆంధ్ర) సిఐటియు చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో షాబాద్ మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల మెడకు ఉరితాళ్ళు బిగిస్తుందని అన్నారు. బ్రిటీష్ కాలం నుంచి కార్మికులు అనేక ప్రాణ త్యాగాలు పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారులు అంబానీ, అధానీల కోసం రద్దుచేసి లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని అన్నారు. విద్యుత్ సవరణ చట్టం 2025, వి బి జి రామ్ జి చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసిలో 100% విదేశీ పెట్టుబడుల అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిఐటియు డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు ప్రశ్నించే తత్వం కోల్పోతారని కంపెనీ యాజమాన్యాలకు బానిసలుగా మారే అవకాశం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 53 లక్షల కోట్లలో కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని కార్మికుల సంక్షేమానికి బడ్జెట్లో ఎలాంటి నిధులు కేటాయించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి ఉమారాణి, సిఐటియు షాబాద్ మండల కన్వీనర్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్,అరుణ్ కుమార్ ,మొయినాబాద్ సిఐటియు మండల ఉపాధ్యక్షులు ప్రభుదాస్, అంగన్వాడి యూనియన్ శంకర్ పల్లి సెక్టార్ అధ్యక్షురాలు రాధా,షాబాద్ సెక్టార్ అధ్యక్షురాలు చంద్రకళ దేవి, సిఐటియు మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు ముంజ గళ్ళ ప్రభుదాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, గ్రామపంచాయతీ శంకర్ పల్లి మండల కార్యదర్శి సుజాత,గ్రామపంచాయతీ యూనియన్ షాబాద్ మండల అధ్యక్షులు బర్ల సత్తయ్య,జిపి చేవెళ్ల మండల కార్యదర్శి చాకలి మల్లయ్య,నాలుగు మండలాల అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు, మిషన్ భగీరథ కార్మికులు, చందన్ వెల్లి పరిశ్రమల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సందబోయిన ఎల్లయ్య పిలుపుతో సార్వత్రిక సమ్మె విజయవంతం

ములుగు 12ఫిబ్రవరి 2026 విజన్ ఆంధ్ర: దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మె ములుగు మండల కేంద్రంలో విజయవంతంగా జరిగింది. సమ్మెలో భాగంగా వేలాది మంది కార్మికులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్లు కార్మికులను బానిసలుగా మార్చే విధంగా ఉన్నాయని విమర్శించారు. కార్మికుల హక్కులను హరించేలా ఈ చట్టాలు రూపుదిద్దుకున్నాయని ఆయన అన్నారు.

విబిజీ రాంజీ పథకం ద్వారా పేదలకు ఉపాధి కల్పించాల్సిన చోట అనేక ఆంక్షలు విధించి అమలు చేయడంలో ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. అలాగే నూతన విద్యుత్ చట్టం, విత్తన చట్టం రైతులు మరియు సాధారణ ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. కార్మికుల వేతనాలు, సంక్షేమ పథకాలను యజమానుల ఆధీనంలోకి ఇచ్చే విధంగా మార్పులు చేశారని, పని గంటలను 12 గంటలకు పెంచడం ద్వారా కార్మికులపై భారాన్ని మోపుతున్నారని అన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో మహిళలను పని చేయించేలా చట్టాలు రూపొందించడం యజమానుల లాభాల కోసం తీసుకున్న నిర్ణయమని విమర్శించారు.

అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన, ఐకెపి, వివో, గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు లేకపోవడం బాధాకరమని చెప్పారు. ఇప్పటికే ఉన్న చట్టాల ప్రకారం కూడా కార్మికులకు సరైన గుర్తింపు లేకపోయిన పరిస్థితిలో, కొత్త కోడ్లతో మరింత ప్రమాదం ఏర్పడిందని అన్నారు.



ములుగు మండలంలోని తునికి, బొల్లారం, కొత్తూరు, సింగనగూడ, బండ మైలారం ప్రాంతాల్లో పరిశ్రమలు మూతపడినట్లు తెలిపారు. వేలాది మంది కార్మికులు సమ్మెలో పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారని చెప్పారు. ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వం కొనసాగిస్తే భవిష్యత్తులో మరింత ఉధృతంగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేష్, స్వామి, అంజలి, ఎల్లస్వామి, నాగేష్, షౌకత్, శమంత, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన రాజాపూర్ పాఠశాల విద్యార్థులు

## -విద్యార్థులను అభినందించిన జిల్లా యువజన క్రీడల అధికారి సీతారామ్



కొల్లాపూర్ ఫిబ్రవరి 12 : (విజన్ ఆంధ్ర ): నాగర్ కర్నూలు జిల్లా కోడేర్ మండలం రాజాపూర్ జెడ్పీ హెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి అత్యపత్య క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. గురువారం కల్వకుర్తిలో నిర్వహించిన ఈ పోటీలలో రాజాపూర్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు చింటు, చరణ్, నాగరాజు, కళ్యాణి, చందన, లు ఫిబ్రవరి 18వ తేదీ నుండి హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించబడనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో వీరు పాల్గొననున్నారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మహేష్ తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులను అభినందించారు. సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి రాజాపూర్ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు షేక్ సుభాని కోరారు.దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రంలో సిఐటియు అనుబంధ సంఘమైన గ్రామ పంచాయతీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు బస్టాండ్ సెంటర్ నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి,నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఎంపీఓ విజయ కుమారికి వినతి పత్రం అందజేశారు.గ్రామ పంచాయతీ కార్మికుల ర్యాలీకి సిపిఎం పార్టీ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని,ఈ కోడ్ వల్ల కార్మికులపై పనిభారం అధికమైతుందని అదేవిధంగా కార్మికులకి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులు ప్రమాదంలో చనిపోతే వారికి ఎటువంటి ప్రమాద బీమా సౌకర్యం




కూడా లేదని,కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే దహన సంస్కారాలకి 20 వేల రూపాయలు తక్షణ సహాయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న గ్రామ పంచాయతీ కార్మికులు నందిపాటి వెంకన్న,చిమట నాగరాజు,రాజుల రామయ్య,చావల వెంకన్న, ప్రమోదు, మధుసూదన్,శీను ఎర్రన్న,వీరస్వామి, సక్కుబాయమ్మ,వెంకటమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల, ఝురాసంగం జాతరకు ప్రత్యేక బస్సులు

జహీరాబాద్, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): మహాశివరాత్రి సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రాలైన ఝురాసంగం శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి జాతర మరియు ఏడుపాయల దుర్గామాత జాతరలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు జహీరాబాద్ డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఝురాసంగం జాతరకు 10 ప్రత్యేక బస్సులు, ఏడుపాయల జాతరకు మరో 10 ప్రత్యేక బస్సులు ఈ నెల 14-02-2026 నుండి 18-02-2026 వరకు నడపనున్నట్లు వెల్లడించారు. మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఈ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులు ప్రైవేట్ వాహనాలు, ఆటోలను ఆశ్రయించకుండా ప్రభుత్వ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు సర్వీసులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# కేతకి సంగమేశ్వర జాతరకు సర్వం సిద్ధం





## - భక్తులకు ఇబ్బంది పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు

## - ఆలయ చైర్మన్, ఈఓ

జహీరాబాద్ ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) : అష్ట తీర్థాల సంగమంగా, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన సంగారెడ్డి జిల్లా ఝురాసంగం శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి మహాశివరాత్రి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 11-02-2026 నుండి 19-02-2026 వరకు వైభవంగా నిర్వహించబడుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ పూజా కార్యక్రమాలు, వాహన సేవలు, హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నాయి. తేదీ 14 (శనివారం): స్వామివారికి రుద్రాభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించబడును. సాయంత్రం 5 గంటలకు శేష వాహన సేవతో పాటు ఊరేగింపు జరుగును. తేదీ 15 (ఆదివారం) -- మహాశివరాత్రి: అగ్ని ప్రతిష్ఠ, గణపతి పూజ, హోమము, స్వామివారికి అభిషేకము నిర్వహించబడును. రాత్రి లింగోద్భవ సమయమున మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, పల్లకి సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును. తేదీ 16 (సోమవారం): స్వామివారికి రుద్రాభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, రుద్రస్వాహాకార హోమము, నవగ్రహ శాంతి హోమము నిర్వహించబడును. సాయంత్రం 5 గంటలకు నంది వాహన సేవ, రాత్రి 12 గంటలకు అగ్నిగుండం పూజ మరియు అగ్ని ప్రతిష్ఠ జరుగును. తేదీ 17 (మంగళవారం): ఉదయం 4 గంటల 30 నిమిషాలకు అగ్నిగుండం కార్యక్రమం, అనంతరం స్వామివారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, రుద్రస్వాహాకార హోమము పూర్ణాహుతి నిర్వహించబడును. సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణోత్సవము, రాత్రి 10 గంటల 30 నిమిషాలకు స్వామివారి విమాన రథోత్సవము వైభవంగా జరుగును. తేదీ 19 (గురువారం): స్వామివారికి రుద్రాభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, బిల్వార్చన కార్యక్రమాలు నిర్వహించబడును. కేతకి వనంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు భారీగా భక్తులు హాజరుకావాలని ఆలయ వర్గాలు కోరారు.

### -స్థల పురాణ గాథ

క్షేత్రం అష్ట తీర్థాల సంగమంగా, దక్షిణ కాశీగా భక్తుల విశ్వాసాన్ని చాటుకుంటూ విశిష్ట స్థల పురాణ గాథలను సొంతం చేసుకుంది. ఇక్కడ వెలసిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి క్షేత్రానికి అపారమైన ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత ఉందని స్థల పురాణాలు తెలియజేస్తున్నాయి. ఇక్కడి శివలింగాన్ని సాక్షాత్ బ్రహ్మదేవుడే ప్రతిష్ఠించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. కృతయుగంలో సూర్యవంశానికి చెందిన కుపేంద్ర మహారాజు తీవ్రమైన చర్మవ్యాధితో బాధపడుతూ ఉండేవాడు. అనేక ప్రయత్నాలు చేసినా వ్యాధి నయం కాకపోవడంతో ఒక సందర్భంలో ఈ ప్రాంతానికి వచ్చి కేతకి వనంలో ఉన్న నీటి గుండంలో స్నానం చేశాడు. అద్భుతంగా అతని వ్యాధి పూర్తిగా నయమైందని చెబుతారు. ఆ రాత్రి సంగమేశ్వర స్వామి రాజుకు స్వప్నంలో దర్శనమిచ్చి తాను అక్కడే వెలసి ఉన్నానని, శివలింగాన్ని వెలికి తీసి ఆలయాన్ని నిర్మించాలని ఆదేశించాడని పురాణ గాథ చెబుతుంది. ఆ నీటి గుండాన్ని పుష్కరిణిగా మార్చి "అష్ట తీర్థం", "అమృత గుండం"గా ప్రసిద్ధి పొందేలా చేశాడని స్థానిక విశ్వాసం. గర్భాలయంలో శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామివారి దివ్య మంగళ లింగరూపాన్ని దర్శించిన భక్తులు అపూర్వమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవిస్తారని చెబుతారు. మంజీరా నది తీరంలో వెలసినందున ఈ స్వామిని సంగమేశ్వర స్వామిగా పిలుస్తారు. శిలాశాసనాల ప్రకారం బ్రహ్మదేవుడు కేతకి పుష్పములతో (మొగిలి పువ్వులతో) శివుని ఆరాధించినట్లు తెలుస్తోంది. అందుకే ఈ స్వామికి "కేతకీ సంగమేశ్వర స్వామి" అనే పేరు ప్రసిద్ధి చెందింది.

### మరో పురాణ గాథ

స్థల పురాణానికి సంబంధించి మరో గాథ కూడా ప్రచారంలో ఉంది. పూర్వం కేతకి అనే అప్సరస ఒక ముని శాపంతో మొగిలి వనంగా మారిందని చెబుతారు. శాప విమోచనార్థం ఆమె శివుని గురించి ఘోర తపస్సు చేయగా, ఆమె భక్తికి ప్రసన్నమైన పరమేశ్వరుడు బాలలింగ రూపంలో అక్కడ వెలిశాడని విశ్వాసం. ఆ కారణంగా ఈ స్వామి సంగమేశ్వర స్వామిగా పూజలు అందుకుంటున్నాడని అంటారు. ప్రధాన ఆలయానికి వెనుక భాగంలో ఉన్న అమృతగుండం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆ గుండంలో స్నానం చేస్తే చర్మ వ్యాధులు నివారణ అవుతాయని భక్తుల నమ్మకం. అలాగే కాశీలోని గంగానదిలోని ఒక ఝరా ఈ గుండంలో అంతర్లీనంగా కలిసివుంటుందని స్థానిక విశ్వాసం. ప్రతి ఏటా మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడుతాయి. వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం తీసుకుంటారు. ఆ మహోత్సవ శోభను వర్ణించడం కష్టమని భక్తులు భావోద్వేగంగా చెబుతున్నారు.

### -కేతకి ఆలయ చైర్మన్ చంద్రశేఖర్



శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని కేతకి ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్స్,త్రాగు నీరు, ఆవరణలోని అమృత గుండంలో స్నానాలు చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తుల సహకా రంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తామన్నారు.

### -ఆలయ ఈవో శివ రుద్రప్ప



శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం విస్తృత స్థాయిలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కార్యనిర్వాహణాధికారి శివ రుద్రప్ప తెలిపారు. బ్రహ్మోత్సవాలకు భారీగా భక్తులు తరలివస్తారని అంచనా వేసిన నేపథ్యంలో, భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. త్రాగునీటి సదుపాయం, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి ఎండ తీవ్రత నుంచి భక్తులకు రక్షణ కల్పిస్తామని తెలిపారు. అమృత గుండంలో స్నానాలు ఆచరించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. జాతర సందర్భంగా జహీరాబాద్ నుంచి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారని వెల్లడించారు. ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. భక్తులకు లడ్డు, పులిహోర ప్రసాదాలు అందుబాటులో ఉంచడంతో పాటు వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పోలీసు శాఖ సహకారంతో బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆలయ ఈవో శివ రుద్రప్ప స్పష్టం చేశారు.

# కౌంటింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి ఏర్పాట్లు

**- కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించిన ఆర్డీఓ**

మహబూబాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 12,(విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లాలో (ఐదు) మున్సిపల్ పరిధిలో జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసి కౌంటింగ్ కోసం సిద్ధం చేశారు.జిల్లాలోని 98 వార్డులు,98 టేబుల్స్ కు గాను, రిటర్నింగ్ అధికారులు 50, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు 50, కౌటింగ్ సూపర్వైజర్స్ 122, మంది,కౌంటింగ్ అసిస్టెంట్ 239 మంది కౌంటింగ్ సిబ్బంది ఉన్నారు.

కౌంటింగ్ కేంద్రాలు 5

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ (బాలికల) రెసిడెన్షియల్ స్కూల్,36 వార్డులు, 36 టేబుల్స్,

తొర్రూరు పట్టణ కేంద్రంలో ఆర్యభట్ట హై స్కూల్,16 వార్డులు, 16 టేబుల్స్,

మరిపెడ పట్టణ కేంద్రంలో సెంట్ అగస్టీన్ హై స్కూల్, 15 వార్డులు, 15 టేబుల్స్,

కేసముద్రం పట్టణ కేంద్రంలో ఏఎంసీ కేసముద్రం-16 వార్డులు, 16 టేబుల్లు,

డోర్నకల్ పట్టణ కేంద్రంలో నిర్మల హై స్కూల్ రైల్వే హాస్పిటల్ లలో 15 వార్డులు, 15 టేబుల్లు,

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణ వేణి పరిశీలించారు. ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది అందుబాటులో ఉంటూ పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగింది.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



చేవెళ్ల,ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అధికారులకు సూచించారు. ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి జాతర నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే కాలె యాదయ్య జాతర ప్రాంగణం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి వామనచారి, గ్రామ పెద్దలతో సమావేశమై నిర్వహణ అంశాలపై చర్చించారు. తాగునీటి వసతి, విద్యుత్ వెలుగులు, పారిశుధ్య నిర్వహణ వంటి విషయాల్లో నిర్లక్ష్యం లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మరుగుదొడ్లు, స్నానాల గదులు తగిన సంఖ్యలో ఏర్పాటు చేసి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జాతర రోజుల్లో భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని, స్థానికుల సహకారంతో ఈ ఆధ్యాత్మిక వేడుకను విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య స్పష్టం చేశారు.

# ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటాలే మార్గం.!

**- ములుగు జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి బి రెడ్డి సాంబశివ**




వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం ములుగు జిల్లా,వెంకటాపురం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు శివాలయం నుండి బస్టాండ్ అంబేద్కర్ సెంటర్ మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బి రెడ్డి సాంబశివ మాట్లాడుతూ 2014లో కేంద్రంలో బిజెపి అధికారం వచ్చాక భారత కార్మిక వర్గం చేస్తున్న ఎనిమిదవ దేశవ్యాప్త సమ్మె ఇది అన్నారు కార్మికులు, కష్టజీవులు, వ్యవసాయకు కార్మికులు, రైతుల జీవన ఉపాధి మీద మునుపేన్నడు లేనంత తీవ్రస్థాయిలో దాడులు జరుగుతున్నాయని విమర్శించారు సంస్కరణ పేరిట మోడీ ప్రభుత్వం యదేచ్చంగా దోపిడీ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.శతాబ్ద కాలం పాటు కార్మికులు సమరశీల పోరాటాలు అశేష త్యాగాలతో సాధించుకున్న హక్కులను లేబర్ కోడ్ పేరిట కాలరాయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం పెట్టుకునే హక్కును 8 గంటల పని విధానాన్ని రద్దు పరచాలని చూస్తున్నారని విమర్శించారు. మతతత్వ కార్పొరేట్ శక్తులు, కార్మిక వర్గాన్ని అస్తిత్వ రాజకీయాల పేరిట విడగొట్టి వాళ్లలో వాళ్లకు తంపులు పెట్టి దేశ సంపదలను, జాతి వనరులను అడ్డు అదుపు లేకుండా మోడీ ప్రభుత్వం కొల్లగొడుతుందని ఆరోపించారు. లేబర్ కోడులను వెంటనే రద్దు పరచాలని, గతంలో ఉన్న కార్మిక చట్టాలను పునరుద్ధించాలని ఆయన డిమాండ్ చేశారు .సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునర్దించాలని డిమాండ్ చేశారు గ్రామీణ నిరుద్యోగం పై చేస్తున్న పోరాటంగా ఈ సమ్మెను చూడాలని కోరారు వివిధ ప్రభుత్వ విభాగాలలో,ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న లక్షలాది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విత్తన బిల్లు, విద్యుత్ సంస్కరణ బిల్లు, రైతులకు ప్రజలందరికీ తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కట్ల నరసింహాచారి బిఎన్ కుమారి, రత్నకుమారి, ప్రేమ కుమారి, సడాలు, రంజిత్, జనగం శ్రీను, రాంప్రసాద్, సుధాకర్, అశోకు, ముదిబాక వీరబ్రహ్మం, నాగమణి, ఉషా, భాగ్య, ప్రభావతి, లక్ష్మీ పోశాలు, సమ్మయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో మహ శివరాత్రి మహోత్సవాలు

జహీరాబాద్ ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): జహీరాబాద్ పట్టణ సమీపంలోని అల్గోల్ రోడ్ శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి మహోత్సవం మరియు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు భక్తుల రాకపోకలు భారీగా ఉండనున్నాయి. ఫిబ్రవరి 14, శనివారం: శిఖర పూజా, ధ్వజారోహణం, మహా గణపతి పూజ, పుణ్యవచనం, గోమాత పూజ, కుంకుమార్చన, శివస్వాముల మహా పడి పూజ, ఇరుముడి కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నారు. ఫిబ్రవరి 15, ఆదివారం -- మహా శివరాత్రి: సర్వేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించబడుతుంది. సమస్త గ్రహదోష నివారణకు, శీఘ్ర మనోవాంఛ ఫలసిద్ధికి, ఐశ్వర్యాల కోసం అఘోర పాశుపత సహిత రుద్రహోమం జరుగుతుంది. సాయంత్రం సుధీర్ ఈవెంట్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో భక్తి గీతాలు, మహిళల కోసం దాండియా కోలాట కార్యక్రమం నిర్వహించనున్నారు. లింగోద్భవ సమయంలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, భజన



కార్యక్రమం జరుగుతుంది. ఫిబ్రవరి 16, సోమవారం: ఉదయం స్వామి, అమ్మవార్లకు పంచామృతాభిషేకం, పల్లకి సేవ, అనంతరం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. భక్తులకు అన్న మహాప్రసాదం వితరణ చేయనున్నారు. మహా శివరాత్రి మహోత్సవాల సందర్భంగా భక్తుల కోసం విస్తృత స్థాయిలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శివ రుద్రప్ప తెలిపారు.

# నేలమరి రాములు మృతి పార్టీకి తీరనిలోటు

**- రైతు సంఘం జిల్లా నాయకులు వీరాంజనేయులు**

నడిగూడెం, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): నేలమర్రీ రాములు మృతి పార్టీకి తీరనిలోటని జిల్లా రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు అన్నారు.మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు నేలమర్రి తిరపయ్య కుమారుడు సిపిఎం సీనియర్ నాయకులు నేలమర్రి రాములు అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు.ఆయన మృతి పట్ల ఏనుగుల మోహన్రావు,అప్పారావు, కృష్ణ సాగర్,వీరబాబు, పవన్,నేలమర్రి కోటయ్య,తిరపయ్య, నాగేష్,శ్రీను,శంకర్ , వెంకటేశ్వర్లు,తదితరులు నివాళులర్పించి,పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి నివాళులర్పించి ,సంతాపం తెలిపారు.

# మున్సిపల్ కౌంటింగ్‌కు రామగుండం పోలీసుల మూడంచెల భద్రత

**- ర్యాలీలు,సభలు, సమావేశాలకు అనుమతి లేదు**

**- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.**

గోదావరిఖని ఫిబ్రవరి-12(విజన్ ఆంధ్ర): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన, లోపలి హాల్, ప్రాంగణం మరియు వెలుపలి ప్రధాన రహదారుల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 100 మీటర్ల పరిధిలో బారికేడ్లు ఏర్పాటు చేసి, అనధికార వ్యక్తులు, వాహనాల ప్రవేశాన్ని నిషేధించారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున గుంపులుగా చేరరాదని సూచించారు. ఫోటో గుర్తింపు కార్డు ఉన్నవారికే ప్రవేశం కల్పించబడుతుందని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, బాణాసంచా, డీజేలు పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు. మొత్తం 1075 మంది పోలీస్, భద్రతా సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

# ఉగాది పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం...

గోదావరిఖని ఫిబ్రవరి-12(విజన్ ఆంధ్ర): ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ (వీ.ఎస్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో ప్రదానం చేయనున్న “ఉగాది పురస్కారాలు--2026” కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ఈ పురస్కారాలకు అర్హులని ఆయన పేర్కొన్నారు. సామాజిక సేవ, విద్య, వైద్య రంగం, సాహిత్యం, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పకళ, జానపద కళలు, మిమిక్రి, ఇంద్రజాలం, హరికథ, బుర్రకథ, కోలాటం, పురహిత సేవలు తదితర రంగాల్లో సేవలందిస్తున్న వారిని ఈ పురస్కారాల ద్వారా సత్కరించనున్నట్లు తెలిపారు. సమాజానికి మేలు చేసే సేవలను గుర్తించి ప్రోత్సహించడం సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన వారు తమ సేవ వివరాలతో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. పురస్కారాలకు సంబంధించి మరిన్ని వివరాలకు 8977748838 నంబర్‌ను సంప్రదించాలని డాక్టర్ సురభి శ్రీధర్ సూచించారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

తెలకపల్లి,ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)సమాజంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని స్థానికులు, దాత కొత్తపల్లి సుధాకర్ రెడ్డి అన్నారు గురువారం శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆయన తన తల్లిదండ్రులైన కొత్తపల్లి అనసూయమ్మ జానకి రామ్ రెడ్డి జ్ఞాపకార్థం భక్తుల సౌకర్యార్థమై దాత సుధాకర్ రెడ్డి తెలకపల్లి శివాలయానికి బోరు మోటారు,1000 లీటర్ల సింథటిక్ నీటి ట్యాంకు విరాళం చేశారు, భక్తులతో ఆయన మాట్లాడారు ప్రజల్లోభక్తి భావం పెరిగి ఆధ్యాత్మిక చింతనలో ఉండడం సంతోషంగా ఉందన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా ప్రతినిత్యం ఆలయాల్లో పూజలు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పెద్దలు సురభి వెంకటేశ్వర్ రావు, తెలకపల్లి సన్నిదానశివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు .

# మహాశివరాత్రి జాతర గోడ పత్రిక ఆవిష్కరణ



కాగజ్ నగర్ ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లి గ్రామ పంచాయితీ వార్డా నది తీరాన ఉన్న శ్రీ శివ సిద్ధి హనుమాన్ ఆలయంలో ఈ నెల13 నుంచి 17 వరకు జరిగే మహాశివరాత్రి జాతర గోడ పత్రికలను గురువారం ఆలయ ప్రాంగణంలో సిఐ సంతోష్ కుమార్, మరియు ఎస్ఐ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోష్, ఉప సర్పంచ్ దోశీగ్రే కేశవ్ రావ్, ఆలయ భూ దాత వసంత్ పటేల్, ఎల్ములే దత్తు పటేల్, రావుత్ రాందాస్, రోహినే సంతోష్, ఆనంద్ రావ్, వార్డ్ మెంబర్స్ అరవింద్, కాళిదాష్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు 24 ఏళ్లు పూర్తి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 12, 2003న రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పుకు నాంది పలికిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ నేటితో 24 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక రాజధాని ప్రాంతానికి ప్రత్యేక కమిషనరేట్ అవసరమనే దూరదృష్టితో అప్పటి పోలీసు ఉన్నతాధికారుల మేధోమథనం ఫలితంగా సైబరాబాద్ కమిషనరేట్ అవతరించింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న ఈ కమిషనరేట్, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఈ 24 ఏళ్ల ప్రస్థానంలో కమిషనరేట్ అభివృద్ధికి కృషి చేసిన కమిషనర్ల సేవలను ఈ సందర్భంగా అధికారులు స్మరించుకున్నారు. ప్రజలతో స్నేహపూర్వక పోలీసింగ్, ఆధునిక సాంకేతిక వ్యవస్థల వినియోగం, ట్రాఫిక్ నియంత్రణలో వినూత్న చర్యలు, మహిళల భద్రతకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సైబరాబాద్ పోలీసులు విశేష ప్రశంసలు అందుకున్నారు. 24వ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలానగర్ ట్రాఫిక్, బాలానగర్ లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా ఐడీపీఎల్ జంక్షన్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ నరేష్ రెడ్డి, ఏసీపీ గిరి ప్రసాద్, సీఐ శ్రీనివాసరావు, సీఐ నరసింహా రాజు తదితర అధికారులు, సిబ్బంది హాజరై, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు, ప్రజా సహకారం ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసు సేవలు ప్రజల సహకారంతోనే ఫలప్రదమవుతాయని అధికారులు పేర్కొంటూ, సైబరాబాద్ పోలీస్ 24వ అవతరణ దినోత్సవ సందర్భంగా పౌరులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, భద్రతల పరిరక్షణలో తమ కర్తవ్యాన్ని మరింత నిబద్ధతతో కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఆర్థిక సహాయం అందజేత



కాగజ్ నగర్ ఫిబ్రవరి12(విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం గురుడుపేట గ్రామానికి చెందిన నగోసే మొండి తండ్రి రామన్న 18సంవత్సరాలు అనే యువకుడు గత నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు ఆర్థిక స్తోమత లేక ఎటువంటి దిక్కు తోచని వీళ్లకు ఎటువంటి ఆస్తులు లేక ఇబ్బంది పడుతున్న క్రమంలో మాలి సంఘం నాయకులు పూలే సేవ సమితి సభ్యులు నీకోడే సంతోష్ సోషల్ మీడియాలో ఆర్థిక సహాయం కోసం పోస్ట్ చేశారు గురుడుపేట గ్రామస్థులు యువకులు మాలి సంఘం నాయకులు వివిధ సంఘాల నాయకులు పూలే సేవ సమితి సభ్యులు తమకు తోచిన సహాయాన్ని అందించా రూ దాతలు అందించిన 43650 రూపాయల ఆర్థిక సహాయాన్ని దినకర్మ ఖర్చుల నిమిత్తం గ్రామ సర్పంచ్ బీంరావు మాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీకోడే గంగారాం చేతుల మీదుగా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు ఈ కారిక్రమంలో మాలి సంఘం నాయకులు పూలే సేవ సమితి సభ్యులు నీకోడే సంతోష్ మోర్లే పాండు రంగ్ గుర్లే శ్రీనివాస్ గురుడుపేట యువజన సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గ్రామ పెద్దలు రామచందర్ కొండయ్య కిష్టయ్య రాజు శ్యామ్రావు వార్డు సభ్యులు వెంకటేశ్ మరియు చిన్న మల్లు గురుడుపేట గ్రామస్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ తుకారాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక సందర్శన

టేకులపల్లి విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 12 జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న సేవలను స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని మందుల నిలువ వివరాలు, రోగులకు అందిస్తున్న రక్త పరీక్షల వివరాలు ప్రసవాల సంఖ్య, హై రిస్క్ గర్భిణీల వివరాలు వారికి అందుతున్న సేవలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించి లక్ష్యసాధనలో సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు అనంతరం టేకులపల్లి లోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగులతో ప్రేమ పూర్వకంగా ఉండాలని ఆదేశించారు అనంతరం టేకులపల్లి లోని కస్తూరాబా గాంధీ బాలికల పాఠశాలని సందర్శించి హాస్టల్ లో పిల్లలకి అందుతున్న వైద్య సేవలని అడిగి తెలుసున్నారు వంటశాలని స్టోర్ రూమ్ తనిఖీ చేసి తగిన సూచనలు చేశారు అనంతరం బాలికలతో ఏర్పాటు చేసిన సమావేశం లో పిల్లలతో మమేకం అయ్యి హాస్టల్లో చదివే పిల్లలకు చక్కగా ఆరోగ్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం అందిస్తున్న చక్కటి పోషకాహారాన్ని వృధా చేయవద్దని శరీరాన్ని పరిశుభ్రం చేసే పీచు పదార్థం అధికంగా లభించే కూరలు పండ్లు తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని శాకాహారంలో అధికంగా లభించే మంచి ప్రోటీన్ పదార్థాలైన చిక్కుడు బఠానీలు పల్లీలు ఇతర పప్పు ధాన్యాలు ప్రతిరోజు తీసుకోవాలని అలాగే ఎటువంటి పోషకాలు లభించని మైదా అధిక షుగర్ మరియు రకరకాల కలర్స్ తో తయారు చేసే జంక్ ఫుడ్ ఆహార పదార్థాలైన నూడిల్స్, పానీ పూరి, చిప్స్, కూల్ డ్రింక్స్ కేకులు, ఐస్ క్రీమ్స్ తీసుకోవద్దని అపరిశుభ్రమైన వాతావరణం లో అమ్మే ఎటువంటి ఆహార పదార్థాలు తాగు నీటిని తీసుకోవద్దని ప్రతి ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మింగాలని, ఆహారం తీసుకునే ముందు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత ప్రతిసారి పరిశుభ్రంగా చేతులు కడుక్కోవాలని ప్రతి విద్యార్థి చక్కటి పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారా మంచి రోగ నిరోధక శక్తిని కలిగి ఉండి చదువుల్లో ఆటల్లో అత్యుత్తమమైన ఫలితాలను సాధించొచ్చని విద్యార్థులకు సూచించారు అనంతరం విద్యార్థులతో లెప్రసీ వ్యాధిపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కందుల దినేష్, డాక్టర్ కంచర్ల వెంకటేష్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ మోహన్, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సంతు, ఉపాధ్యాయ సిబ్బంది వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బయోచార్ నందు అవగాహన కార్యక్రమం



టేకులపల్లి విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 12 : జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామపంచాయతీ నందు బయోచార్ (పత్తి కట్టేనుండి బొగ్గు తయారీ) తయారీ విధానం మరియు పంట పొలాలకు బయోచార్ ఉపయోగాలు గురించి బేతంపూడి మరియు తొమ్మిదవ మైలు తండా గ్రామ రైతులకు, ప్రజలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా హాజరైనారు మరియు రైతులకు ప్రజలకు అవగాహన కల్పించినారు. రైతు భద్రం చేను బయోచార్ బొగ్గు తయారీ విధానాన్ని రైతులకు వివరించారు మరియు రైతు చేనునందు ఏర్పాటుచేసిన అజోళ్ళ పెంపకాన్ని పరిశీలించినారు మరియు దాని ఉపయోగాలు రైతులకు తెలిపినారు. రైతులు తెలివిగా వ్యవసాయం పద్ధతులు నేర్చు కోవాలని ప్రతి రైతు కుటుంబానికి 3 నుండి 4 పద్ధతుల ద్వారా నిరంతరం ఆదాయం వచ్చే మార్గాలు ఎంచుకోవాలి అని కోరినారు ముఖ్యంగా కౌజు పిట్టల పెంపకం , మునగ తోట పెంపకం, చేప పిల్లల పెంపకం పుట్టగొడుగుల పెంపకం తేనెటీగల పెంపకం కూరగాయల పెంపకం మేకల పెంపకం లాంటి వనరుల ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీమతి విద్యా చందన, ఎంపీడీవో కుమారి బైరు మల్లేశ్వరి, మండల తాహసిల్దార్ శ్రీ లంకా వీరభద్రం బేతంపూడి, తొమ్మిదో మైలు తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు శ్రీమతి ఊకే సునీత శ్రీమతి బానోతు పూర్ణ ఎంపీ ఓ గాంధీ, వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, డి ఆర్ డి ఎ కన్సల్టెంట్ శ్రీ రాజు, అదనపు కార్యక్రమ అధికారి కాళంగి శ్రీనివాస్, ఇంజనీర్ లు తిరుపతయ్య, మరియు గణేష్ ఉపాధి హామీ సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది కార్యదర్శులు ప్రజలు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి వరంగల్ జిల్లా

శుక్రవారం, ఫిబ్రవరి 13 - 2026

# నేడే పుర ఫలితం ..!



-తేలనున్న అభ్యర్థుల భవితవ్యం - శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్

- ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఏడు కేంద్రాలు

- ఏనుమాముల మార్కెట్‌తో పాటు జనగామ,మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లిలో ఓట్ల లెక్కింపు

2లో

## ద్విచక్ర వాహనాల..

# చోరీల ముఠా అరెస్టు..!



3లో

-నలుగురు మైనర్లతో సహా ఏడుగురిని అరెస్టు చేసిన పోలీసులు

## మేడారం మహా జాతర..

# హుండీ లెక్కింపు పూర్తి



-13.25 కోట్ల ఆదాయం

- విదేశీ కరెన్సీ , వెండి , బంగారం లభ్యం

2లో

# నేడే పుర ఫలితం

- తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్
- ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఏడు కేంద్రాలు
- ఏనుమాముల మార్కెట్ తోపాటు జనగామ, మహబూబాబాద్, ములుగు భూపాలపల్లిలో ఓట్ల లెక్కింపు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- స్ట్రాంగ్ రూం వద్ద మూడంచెల భద్రత

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి12(విజన్ ఆంధ్ర) :** పుర పోరులో ఉమ్మడి వరంగల్ పట్టణవాసులు ఓటెత్తారు. ఆరు జిల్లాల్లో 12 మున్సిపాలిటీల్లో 260 వార్డులకు బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పరకాల,నర్సంపేట, వర్ధన్నపేట, జనగామ, భూపాలపల్లి, మహబూబాబాద్, డోర్నకల్, తొర్రూరు, మరిపెడ, కేసముద్రం, ములుగు, స్టేషన్ ఘనపూర్ నుంచి 1,073 మంది కౌన్సిలర్ల కోసం పోటీ పడ్డారు. అధికారుల ప్రకటించిన లెక్కప ప్రకారం మొత్తం 3.34,272 మందిగాను 2.63,283 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 80.64 శాతం పోలింగ్ నమోదైంది. అయితే గతంతో పోలిస్తే ఓటింగ్ 13.38 శాతం పెరిగినట్లు అధికారులు ప్రకటించారు.



## ఏడు కౌంటింగ్ కేంద్రాలు..

మున్సిపల్ ఓట్ల లెక్కింపునకు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీల ఓట్లను నగరంలోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో లెక్కించనున్నారు. అదే విధంగా మహబూబాబాద్, డోర్నకల్ మున్సిపాలిటీల ఓట్లను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో లెక్కించనున్నారు. జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీల ఓట్లను జనగామ జిల్లా కేంద్రంలోని విద్యాభివర్ధిని కళాశాలలో నిర్వహించనున్నారు. ములుగు మున్సిపాలిటీ ఓట్లను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో, జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ ఓట్లను జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో, తొర్రూరు మున్సిపాలిటీ ఓట్లను స్థానిక ఆర్యభట్ట స్కూల్ లో, మరిపెడ మున్సిపాలిటీ ఓట్లను స్థానిక సేయింట్ అగస్టీన్ స్కూల్ లో లెక్కించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## స్ట్రాంగ్ రూముల్లో భవితవ్యం..

బ్యాలెట్ పేపర్లతో కూడిన బాక్సులను మున్సిపాలిటీలు, జిల్లా కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపర్చారు. శుక్రవారం ఉదయం 8. గంటలనుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించనున్నారు. దీంతో అభ్యర్థుల భవిత్యం తేలనుంది. స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. అభ్యర్థులకు ఏమైనా అనుమానం ఉంటే వారు కూడా స్ట్రాంగ్ రూం వద్ద ఉండే అవకాశాన్ని కల్పించారు. కాగా, స్ట్రాంగ్ రూముల్లో బ్యాలెట్ బాక్సులు భద్రంగా ఉన్నప్పటికీ ఓటర్ల తీర్పు ఎక్కడెక్కడ ఎవరిని వరిస్తుందోనన్న టెన్షన్ అభ్యర్థుల్లో నెలకొంది.

## నిషేధాజ్ఞల అమలు..

### -సీపీ సన్ ప్రీత్ సింగ్

– జనగామ, స్టేషన్ ఘనపూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రకటించారు. శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా కౌంటింగ్




కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞల అమలులో ఉంటాయన్నారు.


ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడాన్ని నిషేధించారు. ఈ నిషేధం శుక్రవారం ఉదయం 6గంటల నుంచి శనివారం అనగా 14వ తేదీ ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

# మేడారం మహాజాతర హుండీ లెక్కింపు పూర్తి

### -828 హుండీలతో

### రూ.13.25 కోట్ల ఆదాయం

### - విదేశీ కరెన్సీ, బంగారం, వెండి లభ్యం



**వరంగల్, ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర ) :** ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతర హుండీ లెక్కింపు ప్రక్రియ బుధవారంతో ముగిసింది. ఈ నెల 5వ తేదీ నుంచి హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన లెక్కింపులో మొత్తం 828 హుండీలను తెరిచి నగదు, ఆభరణాలను లెక్కించారు. వారం రోజుల పాటు సుమారు 400 మంది సిబ్బంది దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య లెక్కింపు చేపట్టారు. మొత్తం రూ.13,25,83,269 ఆదాయం లభించినట్లు అధికారులు వెల్లడించారు. హుండీల్లో నగదుతో పాటు విదేశీ కరెన్సీ, రద్దు నోట్లు, బంగారం, వెండి ఆభరణాలు కూడా లభించాయి.

గత మహాజాతరలో 540 హుండీల ద్వారా రూ.13.25 కోట్ల ఆదాయం నమోదవగా, ఈసారి 828 హుండీలు ఏర్పాటు చేసినప్పటికీ దాదాపు సమాన స్థాయిలోనే ఆదాయం రావడం విశేషం. హుండీల సంఖ్య గణనీయంగా పెరిగినా ఆదాయం పెరుగుదల పరిమితంగానే ఉండటం గమనార్హమని అధికారులు పేర్కొన్నారు.

భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచే మేడారం జాతరలో లక్షలాది మంది పాల్గొనగా, హుండీ ఆదాయం కూడా భారీ స్థాయిలో నమోదవడం దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడనుంది. లభించిన నగదు, ఆభరణాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంకుల్లో జమ చేయనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

# మహాశివరాత్రి ఎప్పుడు?



**పర్వతగిరి, ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర ) :**మహాశివరాత్రి పండుగను ఈ ఏడాది ఫిబ్రవరి 15న (ఆదివారం) జరుపుకోవాలని పండితులు సూచిస్తున్నారు. మాఘ బహుళ చతుర్దశి తిథి ఫిబ్రవరి 15 సాయంత్రం 5:05 గంటలకు ప్రారంభమై, మరుసటి రోజు 16వ తేదీ సాయంత్రం 5:34 గంటలకు ముగుస్తుంది. శివరాత్రి పూజకు ప్రధానమైన ‘నిశిత కాలం’ 15వ తేదీ అర్ధరాత్రి ఉండటంతో గంగాజలంతో లేదా పంచామృతాల(పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర) తో లింగానికి అభిషేకం చేస్తే శుభప్రదమని అంటున్నారు.

# ద్విచక్ర వాహనాల చోరీల ముఠా అరెస్ట్

## నలుగురు మైనర్లతో సహా ఏడుగురును అరెస్టు చేసిన సంగెం పోలీసులు

**వరంగల్, / సంగెం ఫిబ్రవరి 12 విజన్ ఆంధ్ర :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పాటు హైదరాబాద్ నగరంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను సంగెం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పట్టుబడిన వారిలో నలుగురు మైనర్లును వున్నారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 15 లక్షల విలువ గల 15 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో నలుగురు మైనర్ నిందితులు కాగా, మరో ముగ్గురు నిందితులు దరాంగుల అంజీ, తండ్రి పేరు రవి, వయస్సు 21 హనుమకొండ, ఉర్సు సంతోష్, తండ్రి లింగయ్య 27, జైదా రామ కృష్ణ, తండ్రి రాజయ్య 32, జమ్మికుంట, కరీంనగర్ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, పట్టుబడిన ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో పాటు ఒకే ప్రాంతంలో నివాసం వుండటంతో, తరుచుగా కలుసుకునేవారు. దీనితో వీరి మధ్య స్నేహం కుదరటంతో నిందితులందరు వారికి వచ్చే అదాయంతో మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవారు. దీనితో వారి అదాయం వారి జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ ముఠా పార్కుచేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని విక్రయించడం ద్వారా వచ్చే డబ్బుతో జల్సాలు చేయాలని అనుకున్నారు. దీనితో



నిందితులందరు ఓ ముఠా ఏర్పడి వరంగల్ కమిషనరేట్ పరిధిలో పాటు, హైదారబాద్ నగరంలో తాళం వేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి హన్మకొండ పద్మాక్షమ్మ గుట్ట ప్రాంతంలో రహస్యంగా భద్ర పర్చేవారు. ఈ తరహాలో నిందితులు మొత్తం 15 చోరీలకు పాల్పడగా ఇందులో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు చోరీలకు పాల్పడగా, సంగెం, హసన్‌పర్తి, మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చోప్పున ఆరు చోరీలకు పాల్పడగా ,హన్మకొండ ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున, హైదరాబాద్ మడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలను నిందితులు చోరీ చేశారు. ఈ నెల ఒకటవ తారీకున సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆశాలపల్లి గ్రామంలో ఒక ద్విచక్ర వాహనాన్ని నిందితులు చోరీ చేయడంతో, ఈ చోరీపై వాహన యజమాని సంగెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అధికారుల అదేశాలతో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చెసి దర్యాప్తు చేపట్టగా పోలీసులకు అందుబాటులో వున్న



టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను గుర్తించిన పోలీసులు గురువారం ఉదయం గవిచర్ల గ్రామ గుండ బ్రహ్మయ్య ఆలయం వద్ద ఎస్.ఐ వంశీ కృష్ణ అధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండ గా చోరీ చేసిన రెండు వాహనాలపై ఆరుగురు నిందితులు ప్రయాణిస్తూండగా అనుమానంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులు ఇచ్చిన సమచారంతో పద్మాక్షి గుట్ట ప్రాంతంలో రహస్యంగా భద్రపర్చిన మిగితా ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితులను పట్టుకొని చోరికి గురైన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కబరిచిన మామునూరు ఏసిపి వెంకట్, పర్వతగిరి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రాజగోపాల్, సిసిఎస్ ఇన్స్‌స్పెక్టర్ రాఘవేందర్, సంగెం ఎస్.ఐ వంశీ కృష్ణ, ఏఏఓ సల్మాన్ పాషా, సంగెం హెడ్ కానిస్టేబుల్ సంతోష్, బాబు, కానిస్టేబుళ్ళు శ్రవణ్, యాకూబ్ పాషా, నవీన్, కార్తీక్ లను డిసిపి అభినందించారు.

# ఆర్థిక అక్షరాస్యత ఐశ్వర్యాలకి రాచబాట

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ గంటి కమలాకర్

**సంగెం ఫిబ్రవరి 12 విజన్ ఆంధ్ర :** గీసుగొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గీసుగొండ బ్రాంచ్ ఆధ్వర్యంలో గురువారంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ గంటి కమలాకర్ హాజరై బ్యాంకు ఖాతాదారులందరూ తమ యొక్క కేవైసీ నో యువర్ కస్టమర్ మీ బ్యాంకు ఖాతాని తెరిచేందుకూ, నిర్వహించేందుకూ, అవసరమైనదే అయినా సరళమైనది, ఖాతాని అప్డేట్ చేసుకోవాలని సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్టిక్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక భద్రతా పథకాలు అయినటువంటి ప్రధానమంత్రి సురక్ష



బీమా యోజన రూ. 20, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన రూ. 436, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన మొదలగు పథకాలు అన్నింటిని సద్వినియోగం చేసుకోవాలి ఖాతాదారులందరూ రీకేవైసీ అప్డేట్ చేసుకోవాలని సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అంబుట్స్మెన్ ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది. వరంగల్ జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హవేలీ రాజు మాట్లాడుతూ బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ చాలా రకాలుగా జరుగుతున్నందున అందరూ చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరికైనా సైబర్ ఫ్రాడ్ జరుగుతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ విజయ్, ఆర్డిఓ రమ్య, గంగాదేవిపల్లి గ్రామ సర్పంచ్ కూసం స్వరూప, ఏపీఎం ఈశ్వరయ్య ,సెర్ఫ్ సీసీ బొజ్జ సురేశ్, పంచాయతీ కార్యదర్శి రమ్య, వరంగల్ జిల్లా ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ భాస్కరాచారి,సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు శ్రీకాంత్ మౌనిక రాజేందర్ సాయి హైమా, బ్యాంకు మిత్ర శివాని, వివో ఏ జనార్ధన్, ఉప సర్పంచ్ ప్రశాంత్, కూసం రాజమౌళి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వలస కూలీలకు అండగా నిలిచిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ



**వరంగల్ / సంగెం ఫిబ్రవరి 12 విజన్ ఆంధ్ర :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలానుసారం వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం. సాయి కుమార్ బొల్లికుంటలోని ఇ.యస్.కె. మార్క్ ఇండస్ట్రీస్ ఇటుక బట్టీలో రెస్క్యూ నిర్వహించారు. పొట్టకూటి కోసం పొరుగు రాష్ట్రం నుండి వచ్చిన వలస కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్న విషయాన్ని మరియు కనీస అవసరాలు కల్పించకుండా ఉండటాన్ని న్యాయమూర్తి స్వయంగా గుర్తించి, వారికి విముక్తి కల్పించి, స్వంత రాష్ట్రమైనటువంటి ఒడిశా రాష్ట్రానికి పంపించేలా ఏర్పాట్లు చేయాలని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ను ఆదేశించారు. ఎనిమిది మంది వలస కార్మికులు అతి దయనీయ స్థితిలో పని చేయడాన్ని గమనించారు. వారి పని వేళలు, వారికి అందుతున్న సౌకర్యాలు, వేతనాల గురించి ఆరా తీయగా.. వారు తీవ్రమైన శ్రమ దోపిడికి గురవుతున్నట్లు వెల్లడైంది.దీంతో తక్షణమే స్పందించిన న్యాయమూర్తి, సంబంధిత అధికారులను పిలిపించి కార్మికుల పరిస్థితిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు రావలసిన బకాయిలు చెల్లించేలా ఆదేశించడమే కాకుండా, వారు గౌరవప్రదంగా తమ స్వంత రాష్ట్రానికి చేరుకునేలా రవాణా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. న్యాయమూర్తి చొరవతో వెట్టి చాకిరి నుండి బయటపడిన కార్మికులు, తమను ఆదుకుని స్వస్థలాలకు పంపిస్తున్నందుకు న్యాయస్థానానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవ్యవస్థ పేదలకు, బాధితులకు అండగా ఉంటుందని ఈ ఘటన మరోసారి నిరూపించారు. ఇటుక బట్టి నిర్వాహకుడి లైసెన్స్ రద్దు చేయాలంటూ లేబర్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వినోద, మామునూరు సబ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీకాంత్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, కార్మికులు, ఇటుక బట్టీ నిర్వాహకుడు శివకృష్ణన్, పారా లీగల్ వాలంటీర్ హనుకాంత్ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం


**సంగెం ఫిబ్రవరి 12 విజన్ ఆంధ్ర :** మండలంలోని గవిచర్ల పీఎం శ్రీ మాడల్ స్కూల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026, 27 విద్య సంవత్సరానికి ఆరో తరగతిలో 100 సీట్లు, ఏడు నుంచి పదవ తరగతులలో గల ఖాళీ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జనవరి 28 నుంచి ఫిబ్రవరి 28 వ తేదీలోగా ఌఌఌ.స్త్రఎం్ వశ్రీఖఅ-స్త్రుఖఌ. స్త్రశీజ. ఱఅ ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష రుసుము ూజ విద్యార్థులకు రూ. 200, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ూ౹ఎ, జుఔూ విద్యార్థులకు రూ. 125 హాల్ టికెట్లు డౌన్లోడ్ 9 ఏప్రిల్ 2026 నుండి ప్రవేశ పరీక్ష తేదీ 6వ తరగతి ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష ఉదయం 10 నుండి 12 వరకు నిర్వహించనున్నారు. 7, 10 తరగతుల వారికి 19. ఏప్రిల్ .2026 మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు నిర్వహించబడును.

### మోడల్ స్కూల్ ప్రత్యేకతలు

వరంగల్ జిల్లాలో బెస్ట్ పీఎం శ్రీ స్కూల్ గా ఎంపిక ఆధునితనమైన డిజిటల్ బోధన, అద్భుతమైన లైబ్రరీ, ఆధునాతనమైన సైన్స్ ల్యాబ్ లు, అటల్ టింకరింగ్ ల్యాబ్, నేషనల్ మెన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ స్కీం, కోచింగ్ ఇవ్వబడును. అనుభవజ్ఞులైన ప్రభుత్వ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల బోధన, 6 నుండి 12వ తరగతి వరకు ఉచిత విద్య బోధన, ఐటీ, బ్యూటిషన్ ఒకేషనల్ విద్య బోధన, విశాలమైన ఆటస్థలం, ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం, విజ్ఞాన విహార యాత్రలు, మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం, మినరల్ వాటర్ సౌకర్యం విద్యార్థుల ప్రతిభను గుర్తించే అన్ని రకాల సంస్కృతిక, క్రీడ, ప్రతిభ కార్యక్రమాల నిర్వహణ, పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదివే బాలికలకు హాస్టల్ కలదు.

## బొట్ల యాకయ్య కుటుంబానికి పరామర్శ ఆర్థిక సాయం

**పర్వతగిరి, ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరిగ్రామంలోఇటీవల స్వర్గస్తులైన కుల పెద్దలు క్రీ"శే బొట్ల యాకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి వంతు సహాయంగా కానిస్టేబుల్ బొట్ల రాజు, బొట్ల మధుకర్, పర్వతగిరి గ్రామ సర్పంచ్ కాంటెస్ట్ అభ్యర్థి బొట్ల మధుకర్ కలిసి వారితాతయ్య--నాయనమ్మలు బొట్ల సాయిలు , పెద్ద లచ్చమ్మ , చిన్న లచ్చమ్మల స్మారకార్థంగా యాకయ్య కుమారులు బొట్ల శ్రీకాంత్,ప్రశాంత్ లకు 50 కేజీల బియ్యం మరియు నిత్యావసర సరుకులను అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో బొట్ల యాకరాములు , బొట్ల కోమురయ్య (డ్రైవర్), బొట్ల వెంకటయ్య, కుమారస్వామి, బొట్ల వెంకన్న(వార్డ్ సబ్యులు),బోట్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చింతనెక్కొండలో బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ





**పర్వతగిరి, ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర ) :**వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలంలో చింతనెక్కొండ గ్రామానికి చెందిన పనికర ఉపేంద్ర , కోడూరి కొమ్మలు , చిల్లా సమయ్య , జ్యూలపెల్లి సుధీష్ఠ , మరియు ఏబీ తండా కు చెందిన జాటోత్ జగ్యా ఇటీవల పలు సమస్యలతో మరణించారు, రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ విషయం తెలుసుకొని గురువారం ప్రతి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబల పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మనోధైర్యం నింపినారు.

ఈ పరామర్శలో మాజీ మంత్రి గారితో యం.మనోజ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఏయంసీ డైరెక్టర్ బోయినపెల్లి యుగేందర్ రావు,మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు, మాజీ ఎంపీటీసీ లు కాటోజ్ రాజు,ముద్రబోయిన వాసు,మాజీ ఉప సర్పంచ్ ధర్సోజు దేవేందర్ చారి,పార్టీ ఎస్ సి. సెల్ అధ్యక్షులు జీడీ గట్టయ్య,వార్డు మెంబెర్స్ పీర్ల రాజశేఖర్, జీడీ యాదాద్రి,కొప్పు రాజు, ఇస్లావత్ హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, భూక్యా వీరన్న,మండల కోశాధికారి దబ్బేట నరేష్, సీనియర్ నాయకులు, దుగ్యాల కోటేశ్వరరావు, ఎల్బుల రాజు, పనికర శ్రీనివాస్,మండల నాయకులు చింతపట్ల సునీల్ రావు,బంధారపు రంజిత్, మారబోయిన శివ వంగ కుమారస్వామి,నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





# వర్ధన్నపేట మునిసిపల్ కార్యాలయంలో కౌంటింగ్ ఏర్పాట్లు

### అధికారులకు పలు సూచనలు చేసిన ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్/ వర్ధన్నపేట ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర ) :** వర్ధన్నపేట మునిసిపల్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం జరిగే కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు ఎన్నికల నిబంధనలు పక్కాగా పాటిస్తూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అత్యంత పారదర్శకంగా, సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేందుకు కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్ ప్రతి అంశంపైన సంపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అనుసరించాల్సిన విధానం, లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్స్ ల ద్వారా పోలైన ఓట్ల లెక్కింపు ఏవిధంగా చేపట్టాలి, కౌంటింగ్ టేబుల్స్, రౌండ్లు వారిగా ఫలితాలు వెల్లడిలో కౌంటింగ్ సూపర్వైజర్స్ తిసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏజేంట్లు, అభ్యర్థులతో వ్యవహరించాల్సిన తీరు వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి సందేహం వచ్చినా వెంటనే పై అధికారులను సంప్రదించాలని తెలిపారు. సిబ్బంది అందరూ ఐడి కార్డులు ధరించి ఫిబ్రవరి 13వ తారీకు ఉదయం 6 గంటల వరకు



కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరుకోవాలని అన్నారు.కౌంటింగ్ ఏజేంట్ల వివరాలు అందిన వారికే ఆర్వోలు ఏజేంట్లగా గుర్తింపు కార్డులు జారిచేయాలన్నారు. ఉదయం 8 గంటలకు మున్సిపల్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభించాలని అన్నారు.

కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఓటు లెక్కింపులో ఖచ్చితత్వం పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అదేవిధంగా, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ పూర్తి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, సీబీసీడీఓ పుష్పలత, మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహసీల్దార్ విజయ్ , ఎన్నికల అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్పోర్ట్ ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలి

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని కోరిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి12(విజన్ ఆంధ్ర):** తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ కు సమీపంలో నిర్మించనున్న మామునూరు విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కె. రామ్మోహన్ నాయుడు గారికి ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తయినందున వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి గారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గారితో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో సమావేశమయ్యారు. మామునూరు ఎయిర్‌పోర్ట్‌లో కార్గో సేవలతో పాటు మెయింటెనెన్స్, ఓవర్ హాల్ రిపేర్ (ఎంఓఆర్) సదుపాయాలు ఉండేలా చూడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. జౌళి, ఇతర పరిశ్రమలతో వరంగల్ నగరం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని,



వరంగల్‌కు దగ్గరలో రెండేళ్లకోకసారి ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క – సారలమ్మ జాతర మేడారంలో నిర్వహించడం వంటి ప్రాధాన్యతలను వివరించారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ పనుల ప్రారంభానికి తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను అక్కడకు పంపిస్తానని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు, డాక్టర్ మల్లు రవి గారు, సురేశ్ షెట్కార్ గారు, రామసహాయం రఘురాంరెడ్డి గారు, గడ్డం వంశీకృష్ణ గారితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

## మున్సిపోల్స్ : కాంగ్రెస్ హుషారు

# - బీఆర్ఎస్, బీజేపీ దిగాలు!

**వరంగల్ /వర్ధన్నపేట, ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర )** తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో జరిగిన ఎన్నికల్లో దాదాపు 70 శాతానికి పైగా పోలింగ్ నమోదు అయింది. ఈ ఎన్నికలు అనధికార రిఫరెండమే. పట్టణ ప్రజల పల్స్ తెలుస్తుంది. సాధారణంగా స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి ఉండే సానుకూలత ఈసారి కూడా కాంగ్రెస్‌కు స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పట్టణ పరిపాలనపై తీసుకుంటున్న నిర్ణయాలు ఓటర్లను ప్రభావితం చేసినట్లు తెలుస్తోంది. సుమారు 80 శాతానికి పైగా మున్సిపాలిటీలను గెలుచుకుంటామన్న కాంగ్రెస్ ధీమా ఫలితాల్లోనూ ప్రతిబింబించే అవకాశం ఉంది.

### రెండో స్థానం కోసం హోరాహోరీ

### -- బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ

మున్సిపాలిటీల్లో అధికార కాంగ్రెస్ తర్వాత రెండో స్థానంలో ఎవరు నిలుస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. క్షేత్రస్థాయిలో ఉన్న బలమైన కేడర్ , గత పదేళ్ల పాలన గుర్తింపుతో బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీల్లో రెండో స్థానాన్ని నిలబెట్టుకునేలా కనిపిస్తోంది. అయితే, బీజేపీ కొన్ని పట్టణ ప్రాంతాల్లో పుంజుకున్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా చూస్తే అది నామమాత్రపు పోటీకే పరిమితమయ్యే సూచనలు ఉన్నాయి. బీజేపీ తన బలాన్ని నిరూపించుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, సంస్థాగత నిర్మాణం గట్టిగా ఉన్న మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ తన ఉనికిని చాటుకోనుంది. కనీసం ఇరవై మున్సిపాలిటీలు గెల్చుకునే అవకాశాలు ఉన్నాయని ఆ పార్టీ ప్రాథమికంగా అంచనాకు వచ్చింది.

### కార్పొరేషన్లలో మారుతున్న సమీకరణాలు

ఏడు మున్సిపల్ కార్పొరేషన్లలో పరిస్థితి మున్సిపాలిటీలకు భిన్నంగా ఉంది. ఇక్కడ బీఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం కనిపిస్తోంది. ఐదు కార్పొరేషన్లలో కాంగ్రెస్ ఏకపక్షంగా దూసుకుపోయే అవకాశం ఉండగా, రెండు చోట్ల బీజేపీ గట్టి పోటీనిస్తోంది. ముఖ్యంగా కరీంనగర్, నిజామాబాద్ వంటి పట్టణాల్లో మతపరమైన , రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఇక్కడ మజ్లిస్ ( పార్టీ నిర్ణయాత్మక శక్తిగా మారనుంది. మజ్లిస్ మద్దతుతో కాంగ్రెస్ లేదా కాంగ్రెస్ పరోక్ష సహకారంతో మజ్లిస్ మేయర్ పీఠాలను కైవసం చేసుకునే వ్యూహాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.


### బీఆర్ఎస్ దీన స్థితికి నిదర్శనమా?

ఈ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ చెబుతున్నట్లుగా ప్రభుత్వ వ్యతిరేకతను ప్రతిబింబించడం కంటే, ఆ పార్టీ సొంత బలహీనతలను బయటపెట్టేలా ఉండనున్నాయి. వరుస ఓటములతో కుంగిపోయిన కేడర్‌లో ఉత్సాహం నింపేందుకు ఈ ఎన్నికలు ఒక అవకాశంగా భావించినా, ఫలితాలు ఆ పార్టీకి ఇబ్బందికరంగా ఉండే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే, తెలంగాణ ఓటర్లు ప్రభుత్వం మార్పు తర్వాత కనీసం రెండేళ్ల పాటు అదే ధోరణిని కొనసాగించాలని కోరుకుంటున్నట్లు ఈ పోలింగ్ సరళి స్పష్టం చేస్తోంది. ఫలితాలను బట్టి రాజకీయాలు మారనున్నాయి. శుక్రవారం తెలంగాణ రాకీయాల్లో ఓ బిగ్ డే అనుకోవచ్చు.

---

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన వారికి అభినందనలు

### బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు



**వరంగల్, ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర ) :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు గురువారం ఇచ్చిన సార్వత్రిక సమ్మెలో గల్లీ నుండి ఢిల్లీ వరకు కోట్లాదిమంది కార్మికులు కర్షకులు శ్రమజీవులు పాల్గొని జయప్రదం చేసిన వారందరికి భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు అభినందనలు తెలియజేశారు. కార్మికులను బానిసలుగా చేసే ,సంఘటిత, అసంఘటితరంగ కార్మిక హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి గతంలోని కార్మిక చట్టాలను అమలు చేయాలని, కోట్లాదిమంది రైతు కూలీల పొట్ట కొట్టే విబి–జి రామ్ జీ చట్టం రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి 200 రోజులు పనులు కలిగించి రోజుకు రూ.700 కూలీ ఇవ్వాలని, జాతీయ విత్తన చట్టం రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని ,రైతు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కలిపించాలని, కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్ట్ –అవుట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్స్ సాధనకై దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వగా కోట్లాదిమంది సమ్మెలో, నిరసన ప్రదర్శనలలో పాల్గొని సమ్మెను సంపూర్ణంగా జయప్రదం చేశారన్నారు. వృద్ధతంగా నిర్వ హిం చేందుకు సమాయత్తం కావాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు.

## 108 అంబులెన్సు ఆకస్మిక తనిఖీ

**పర్వతగిరి,ఫిబ్రవరి12(విజన్ ఆంధ్ర) :** పర్వతగిరి మండల కేంద్రంలో ఉన్నటువంటి 108అత్యవసర అంబులెన్సు ను బుధవారం జిల్లా ఈ ఎం ఈ గుర్రపు భరత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన వాహనం లో ఉన్నటు వంటి రిజిస్టర్లు మెడిసిన్, వివిధ పరికరాలు, ఆక్సిజన్ కి సంబందించిన అన్నిటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, సిబ్బందికి తగు సలహాలు, సూచనలు అందిచడం జరిగింది. కాల్ సెంటర్ నుండి వచ్చిన ప్రతి కాల్స్ కి సమాధానం ఇచ్చి, కేసు వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి సకాలంలో చేరే విధంగా, విధులలో అప్రమత్తం గా ఉండాలని,జాగ్రత్తగా వాహనాన్ని నడపాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక అంబులెన్సు ఈ ఎం టీ శ్యామ్ సుందర్ మరియు పైలట్ రమేశ్ పాల్గొన్నారు.



# నల్ల చట్టాలు రద్దు చేయాలంటూ కదం తొక్కిన కార్మికులు

**కార్మికుల సమ్మె సక్సెస్ చేసిన కార్మికులకు ధన్యవాదములు:**

**సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్**

**గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు గజ్జల మౌనిక**

**వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాదాసి యాకుబ్**

**కెవిపిఎస్ మండల నాయకులు పోడేటి దయాకర్**

**గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల అధ్యక్షులు నకర కంటి రామచందర్**



**పర్వతగిరి, ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర ) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు కార్మికులు పర్వతగిరి మండల కేంద్రంలో గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. సమ్మె విజయవంతానికి సమస్త కార్మిక లోకం కదిలింది. కార్మికుల గొంతుకలు ఒక్కటై నినాదాలతో హోరెత్తించారు. ఐకమత్యంతో సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికను పంపారు. స్థానిక పెట్రోల్ బంక్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, రైతుఆధ్వర్యంలో కార్మికులు భారీర్యాలీ చేపట్టారు. ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు గజ్జల మౌనిక వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాదాసి యాకోబు కెవిపిఎస్ మండల నాయకులు పోడేటి దయాకర్ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల అధ్యక్షులు నకర కంటి రామచందర్ మాట్లాడుతూ కార్మికుల సమ్మె సక్సెస్ చేసిన కార్మికులకు ధన్యవాదములు తెలిపినారు.

కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీమ్‌వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వరంగ సంస్థలు పరిరక్షించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, ప్రజాధనంతో నిర్మించుకున్న , రైల్వేలు, బ్యాంకులు, ఎల్ఐసి, రక్షణ రంగం, గనులు, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు అప్పనంగా అప్పగిస్తే సహించేది లేదన్నారు. కార్మికులకు కనీస వేతనం ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు మండల కో కన్వీనర్ జిల్లా స్వరూప, లక్ష్మీ భవాని, జ్యోతి,మంగ, సునీత, సుల్తానా, అరుణ, లలిత, వనిత ప్రేమలత సామ్రాజ్యం, శారద సుమిత్ర,రజిత, సుగుణ, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు రాపాక భాస్కర్, ఒగ్గు మల్ల రామ్ సాగర్, చిదురు రజిని బాబు, రైతుసంఘం మండల అధ్యక్షుడు బానోతు మోహన్, ఆశా కార్యకర్తలు భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకాగ్రతే విద్యార్థికి విజయ రహస్యం

**విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడాలి...**

**ఏకాగ్రతతో చదివి పరీక్షలకు సిద్ధమై**

**ఆనందంగా ఎదుర్కోవాలి**

**మాజీ ఐపీఎస్ అధికారి సీబిఐ జేడీ లక్ష్మీనారాయణ**






ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, రోటరీ క్లబ్ సెక్రెటరీ జి. ఎల్లరాజు, శ్రీకాంత్, డి. నరసింహారావు , రవీందర్, రాజయ్య, సుధాకర్ పర్వతగిరి మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**పర్వతగిరి, ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి ఉన్నత పాఠశాలలో గురువారం రోటరీ క్లబ్ వరంగల్ మరియు పర్వతగిరి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కొరకు చేపట్టిన ప్రేరణ కార్యక్రమానికి ప్రధాన వక్త గా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఏకాగ్రతే విజయ రహస్యమని మాజీ ఐపీఎస్ అధికారి సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడాలని ఏకాగ్రతతో చదివి పరీక్షలకు సిద్ధమై వాటిని ఆనందంగా ఎదుర్కోవాలని అన్నారు. పరీక్షలకు సంసిద్ధంగా లేని విద్యార్థి పరీక్షలంటే ఆందోళన చెందుతారని అన్నారు. ప్రతి విద్యార్థి నిత్యజీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ముందుగా క్రమశిక్షణను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల కొరకు రోటరీ క్లబ్ వారు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన వరంగల్ విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు సంసిద్ధులు అవ్వాలని వంద శాతం ఉత్తీర్ణతని సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాంప్రసాద్ గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. జీవితంలో కొన్ని రోజుల కష్టపడితే జీవితాంతం సుఖంగా ఉండవచ్చని అన్నారు. రోటరీ క్లబ్ వరంగల్ ప్రెసిడెంట్ శివప్రసాద్ గారు మాట్లాడుతూ పర్వతగిరి మండలంలో రోటరీ క్లబ్ విద్యార్థుల కొరకు చేస్తున్న కార్యక్రమాలను తెలిపారు. కార్యక్రమం అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి 21 మంది విద్యార్థులకు రోటరీ క్లబ్ వరంగల్ వారి సహకారం తో అందించిన సైకిళ్లను మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, సంపాదకులుగా డాక్టర్ మడత భాస్కర్ మరియు పాఠశాల బృందం రూపొందించిన పాఠశాల మాస పత్రిక "అక్షర వాహిని" జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. పర్వతగిరి కస్తూర్బా పాఠశాల పూర్వ విద్యార్థిని ధరావత్ నికిత ఉన్నత చదువుల కొరకు రోటరీ క్లబ్ వరంగల్ వారిచే ఏర్పాటి చేసిన ఆర్థిక సహకారాన్ని జెడి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా విద్యార్థినికి అందించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి వ్యవహరించగా కార్యక్రమంలో పర్వతగిరి



# చిన్నారులను గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి







**వరంగల్ టౌన్.ఫిబ్రవరి12(విజన్ ఆంధ్ర);** గత నెల జనవరి మాసంలో కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ పరిసరాల్లో చిన్నారులను అపహరించి విక్రయాలకు పాల్పడు తున్న ముఠాను టాస్క్‌ఫోర్స్, కాజీపేట పోలీసులు సంయుక్తం అరెస్టు చేసి నిందితుల నుండి అపహరణకు గురైన చిన్నారులను రక్షించడం జరిగింది. రక్షించబడిన కొందరు చిన్నారులను వారి తల్లిదండ్రులను గుర్తించి అప్పగించడమైనది. అపరహణకు గురై రక్షించబడిన పై ఫోటోలోని మరో ముగ్గురు చిన్నారులు ప్రస్తుతం శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో వున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో ఫోటోలోని చిన్నారులలో ఒకరైన 6 సంవత్సరాల వయస్సు బాబు 2023, అక్టోబర్ నెలలో కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నుండి నిందితులు అపహరించినట్లుగా వెల్లడించారు. మరో ఏడు మాసాల పాపను 2025, ఆక్టోబర్ లో మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసరాల నుండి, అలాగే మరో 5మాసాల పాపను నిందితులు రామగుండం రైల్వే స్టేషన్ పరిసరాల నుండి అపరిహరించినట్లుగా పోలీసుల విచారణలో తెలియజేసారు. ఈ ముగ్గురు చిన్నారులను ఎవరైన గుర్తించిట్లుయితే కాజీపేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, సెల్ నంబర్ 8712685122 సంప్రదించి, తగిన రుజువులు చూపించిన రక్తసంబంధీకులకు చిన్నారులను అప్పగించబడుతుందని కాజీపేట ఇన్స్‌స్పెక్టర్ తెలియజేసారు.

# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి



## మాజీ పట్వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి..

**పర్వతగిరి, ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండలానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మాజీ వార్డు సభ్యులు కీ శే.బొట్ల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలుసుకుని గురువారం వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.ఈ సందర్భంగా యాకయ్య మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.అనంతరం పర్వతగిరి గ్రామం లో మాజీ పట్వారి బొట్ల కనకరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని వారి స్వగృహానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన చేసినారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గారితో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు , గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కొప్పు రాజు, బొట్ల వెంకన్న,ఇస్లావత్ హరీష్,నాయకులు చింతపట్ల సునీల్ రావు బంధారపు రంజిత్, నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు చిన్నపెల్లి అజయ్ గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# విమానాశ్రయాల అభివృద్ధిపై పార్లమెంట్ లో గలమెత్తిన వరంగల్ ఎంపీ కావ్య



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి12(విజన్ ఆంధ్ర) :** తెలంగాణలో విమానాశ్రయాల మౌలిక వసతుల అభివృద్ధిపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ప్రయాణికుల సౌకర్యాలు, భద్రతా మౌలిక వసతుల పెంపుపై ఎంపీ లేవనెత్తిన ప్రశ్నకు కేంద్ర పౌర విమానయాన శాఖ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది.హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికుల సామర్థ్యాన్ని 12 మిలియన్ నుంచి 34 మిలియన్‌కు పెంచినట్లు కేంద్రం వెల్లడించింది. కార్గో టెర్మినల్--2, ట్రాన్సిట్ లౌంజ్ ప్రారంభించడంతో పాటు సుమారు రూ.1,325 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపింది. ప్రధాన రహదారి విస్తరణ, బ్రావో టాక్సీవే పొడిగింపు పనులు కొనసాగుతున్నాయని పేర్కొంది. అలాగే బేగంపేట విమానాశ్రయంలో రన్‌వే రీసర్ఫేసింగ్, పేవ్‌మెంట్ అప్‌గ్రేడేషన్, పెరిమిటర్ రోడ్ విస్తరణ వంటి పనులు పూర్తయ్యాయని, వీటికి రూ.42 కోట్ల వ్యయం చేసినట్లు కేంద్రం అంగీకరించింది.తెలంగాణలో విమాన రాకపోకలు వేగంగా పెరుగుతున్నప్పటికీ, కేంద్రం ఇప్పటివరకు దశలవారీ అభివృద్ధి పేరుతో ఆలస్యం చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రశ్నతో రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి అంశం జాతీయ స్థాయిలో చర్చకు వచ్చింది. ప్రాంతీయ అనుసంధానం పెంపు కోసం మరిన్ని నిధులు, వేగవంతమైన పనులు అవసరమని, తెలంగాణకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్రాన్ని కోరారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ



**ఖిలా వరంగల్ ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర ):** ఖిలా వరంగల్ తూర్పు కోటకు చెందిన గోళ్ల బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుమారులు గోళ్ల సంపత్ కుమార్, గోళ్ల సుదర్శన్ వారి కుటుంబ సభ్యులను పెరిక కుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు అల్లం రాజేశ్ వర్మ గురువారం పరామర్శించారు. అలాగే, తూర్పుకోటకు చెందిన జర్నలిస్టు సంగని శివ కుమార్ బావ కానుగంటి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పెరిక కుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు అల్లం రాజేశ్ వర్మ గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం నాయకులు సీనియర్ జర్నలిస్టు మంచాల రాజు, అంకతి అభిలాష్ కుమార్, బిల్ల భగత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యత ఐశ్వర్యాలకి రాచబాట

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ గంటి కమలాకర్



**సంగెం ఫిబ్రవరి 12 విజన్ ఆంధ్ర:** గీసుగొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గీసుగొండ బ్రాంచ్ ఆధ్వర్యంలో గురువారంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ గంటి కమలాకర్ హాజరై బ్యాంకు ఖాతాదారులందరూ తమ యొక్క కేవైసీ నో యువర్ కస్టమర్ మీ బ్యాంకు ఖాతాని తెరిచేందుకూ, నిర్వహించేందుకూ, అవసరమైనదే అయినా సరళమైనది, ఖాతాని అప్డేట్ చేసుకోవాలని సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్టిక్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ విజయ్, ఆర్డిఓ రమ్య, గంగాదేవిపల్లి గ్రామ సర్పంచ్ కూసం స్వరూప, ఏపీఎం ఈశ్వరయ్య ,సెర్ఫ్ సీసీ బొజ్జ సురేశ్, పంచాయతీ కార్యదర్శి రమ్య, వరంగల్ జిల్లా ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ భాస్కరాచారి,సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు శ్రీకాంత్ మౌనిక రాజేందర్ సాయి హైమా, బ్యాంకు మిత్ర శివాని, వివో ఏ జనార్ధన్, ఉప సర్పంచ్ ప్రశాంత్, కూసం రాజమౌళి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.